KR TV

మన క్రాంతి

ఇది వాస్తవ పత్రిక...








Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati

సంపుటి: 01 | సంచిక 263 | సోమవారం 25 ఆగస్టు 2025 | ఎడిటర్ : సందెపల్లి క్రాంతి కుమార్ | పేజీలు: 8 | వెల: 3 రూ/-




# పార్టీ మారిన ఎమ్మెల్యేలు రాజీనామా చేసి గెలవాలి..

●ఉప ఎన్నికలకు సిద్ధంగా రండి: రేవంత్‌కు బీఆర్ఎస్ ఛాలెంజ్ ●రెండు నెలల్లో చేసిన అప్పులు పదేళ్లను మించాయి ●కేసీఆర్ హయాంలో విద్యుత్ సమస్య పరిష్కారం ●రియల్ ఎస్టేట్ కుప్పకూలడానికి కాంగ్రెస్ హైడ్రా వ్యవహారాలే కారణం ●ప్రజల కోసం కాదు, స్వార్థం కోసం పార్టీ మారిన ఎమ్మెల్యేలు: కేటీఆర్ ధ్వజం

పార్టీ మారిన ఎమ్మెల్యేలు తమ పదవులకు రాజీనామా చేసి, దమ్ముంటే ఉప ఎన్నికల్లో పోటీ చేసి తిరిగి గెలవాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సవాల్ విసిరారు. రేవంత్ రెడ్డి తన 20 నెలల పాలనలో తెలంగాణ ప్రజలకు చేసిన మంచిని చూపించి, ఉప ఎన్నికలకు వెళ్లాలని డిమాండ్ చేశారు. సుప్రీంకోర్టు తాజా తీర్పుతో పార్టీ మారిన ఎమ్మెల్యేలకు ఓటమి భయం పట్టుకుందని ఆయన వ్యాఖ్యానించారు. శేరిలింగంపల్లి నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశంలో కేటీఆర్ మాట్లాడారు. నాయకులు మోసం చేసినా, కార్యకర్తలు మాత్రం గులాబీ జెండాను గుండెల్లో పెట్టుకున్నారని కేటీఆర్ ప్రశంసించారు. కాంగ్రెస్ నాయకుల బ్లాక్‌మెయిల్ దందాల కోసమే హైడ్రా పనిచేస్తుందని ఆరోపించారు. హైడ్రా అరాచకాలతోనే హైదరాబాద్‌లో రియల్ ఎస్టేట్ పూర్తిగా కుప్పకూలిందని విమర్శించారు. బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో చేసిన అప్పుల కంటే ఎక్కువ అప్పులను కేవలం 20 నెలల కాలంలోనే చేసిన రేవంత్ రెడ్డికి తాను చేసిన అభివృద్ధిని చెప్పుకునే దమ్ముందా అని కేటీఆర్ నిలదీశారు.

కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న పదేళ్ల కాలంలో ఒకవైపు అభివృద్ధి, మరోవైపు సంక్షేమంతో రాష్ట్రం అభివృద్ధిలో దూసుకుపోయిందని కేటీఆర్ అన్నారు. 2014లో గ్రేటర్ హైదరాబాద్‌లో బీఆర్ఎస్‌కు కేవలం ఇద్దరు ఎమ్మెల్యేలు మాత్రమే ఉండేవారని గుర్తు చేశారు. కేసీఆర్ సీఎం అయిన ఆరు నెలల్లోనే తీవ్ర విద్యుత్ సమస్యను పూర్తిగా పరిష్కరించి, ఇళ్లలో, షాపుల్లో కనిపించే ఇన్వర్టర్లు, జనరేటర్లను కనిపించకుండా చేశారని చెప్పారు.

## వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో హీరో బాలకృష్ణ



వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ లో హీరో బాలకృష్ణ పేరు నమోదు అయింది. యూకేకు చెందిన సంస్థ ఆయన పేరును గోల్డ్ ఎడిషన్ లో చేర్చింది. 50 ఏళ్ల పాటు హీరోగా నటించినందుకు బాలకృష్ణకు గుర్తింపు దక్కింది.

## ఈ మిషన్ మన దేశానికి ఒక పెద్ద విజయం

: శుభాన్ను శుక్లా




భారత వ్యోమగామి కెప్టెన్ శుభాన్ను శుక్లాను రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్ సత్కరించిన విషయం తెలిసిందే. ఆ సందర్భంగా శుభాన్ను శుక్లా మీడియాతో మాట్లాడుతూ..”భారత రక్షణ మంత్రి నన్ను సత్కరించారు. ఈ మిషన్ మన దేశానికి ఒక పెద్ద విజయం అని నేను భావిస్తున్నాను. ఈ మిషన్ విజయం సరైన సమయంలో జరిగింది.

## మనలో మనం ఆ పని చేయకూడదు..

సొంత పార్టీ సోషల్ మీడియాపై ఈటల సంచలన వ్యాఖ్యలు



స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్లేందుకు రేవంత్ రెడ్డి సర్కార్ భయపడుతోందని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ విమర్శించారు. ఓటమి భయంతోనే బీసీ రిజర్వేషన్ల అంశాన్ని సాకుగా చూపుతోందన్నారు. ఎన్నికలను కాలయాపన చేసేందుకే సాకులు వెతుక్కుంటోందని ఆరోపించారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో ఇవాళ హైదరాబాద్ బైరామాల్ గూడలో బీజేపీ సోషల్ మీడియా, ఐటీ వర్క్ షాప్ లో ఈటల రాజేందర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఆయన.. అసెంబ్లీ, జిల్లా పరిషత్, మండల పరిషత్, గ్రామ పంచాయతీలు సమగ్రంగా పనిచేస్తేనే నిజమైన గ్రామ స్వరాజ్యం సిద్ధించినట్లు అన్నారు.

## తెలంగాణలోనూ దొంగ ఓట్లు ఉన్నాయి - మహేశ్ కుమార్ గౌడ్



తెలంగాణలోనూ దొంగ ఓట్లు ఉన్నాయని కాంగ్రెస్ పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. దొంగ ఓట్లతోనే బీజేపీ 8 ఎంపీలను గెలించిందని ఆరోపించారు. లేదంటే ఒక్క ఎంపీ కూడా గెలిచేవారు కాదని అన్నారు. దొంగ ఓట్లు లేకపోతే బండి సంజయ్ కూడా ఎంపీగా గెలిచేవాడు కాదని వ్యాఖ్యానించారు. దేశవ్యాప్తంగా ఓట్ చోరీపై చర్చ జరుగుతున్న వేళ మహేశ్ కుమార్ గౌడ్ చేసిన వ్యాఖ్యలు ఆసక్తికరంగా మారాయి.

## స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్లు చట్టపరంగా ఇవ్వాలి

: ఆర్ కృష్ణయ్య



స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్లు పార్టీ పరంగా వద్దని చట్టపరంగా ఇవ్వాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు, రాజ్యసభ సభ్యుడు ఆర్ కృష్ణయ్య డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆదివారం బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో బీసీ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ నీలా వెంకటేష్ అధ్యక్షతన జరిగిన సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎంపీ. ఆర్ కృష్ణయ్య మాట్లాడుతూ.. బీసీ రిజర్వేషన్లు విషయంలో రాష్ట్ర ప్రభుత్వం ఊగిసలాడుతుందని విమర్శించారు.


## 30 మంది ఎమ్మెల్యేల గెలుపు వెనుక మార్వాడీల డబ్బులు




తెలంగాణలో “మార్వాడీ గో బ్యాక్” ఉద్యమం ఊపందుకుంటున్న సమయంలో తెలంగాణ విఠల్ పలు సంచలన ఆరోపణలు చేసారు. తెలంగాణ ఎన్నికలపై మార్వాడీల డబ్బు గణనీయమైన ప్రభావం చూపిందని, అన్ని ప్రధాన పార్టీలకు వారి నుంచి కోట్లాది డబ్బు అందిందని తీవ్ర ఆరోపణలు చేసారు. అందువల్లే మార్వాడీ గో బ్యాక్ ఉద్యమంపై ఎవరూ మాట్లాడటం లేదని విమర్శించారు. దాదాపు 30 మంది తెలంగాణ ఎమ్మెల్యేల గెలుపు వెనుక మార్వాడీలు డబ్బులు ఉన్నాయని విఠల్ అన్నారు.


## దేవుడు మంచి డిజైనర్.. నేచర్ మంచి గురువు.. మనం మంచి స్టూడెంటా కాదా అనేది ప్రశ్న

●తెలంగాణను 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా అభివృద్ధి చేయడం లక్ష్యం● హైదరాబాద్ ఫార్మా, బయోటెక్, మెడ్‌టెక్ రంగాల్లో దేశానికి అగ్రగామి కేంద్రంగా మారుతోంది ●సుల్తాన్‌పూర్ మెడికల్ డివైసెస్ పార్క్‌లో 60కి పైగా కంపెనీలు కార్యకలాపాలు ప్రారంభించాయి● కృత్రిమ మేధస్సు బయోడిజైన్‌కు ప్రకృతిలోంచి తీసుకున్న స్ఫూర్తిదాయక ఉదాహరణ ● స్టార్టప్‌లు, MSMEలకు పూర్తి మద్దతు.. తెలంగాణలో ఆరోగ్య రంగ ఆవిష్కరణలకు ప్రభుత్వం కట్టుబాటు – బయోడిజైన్ సమ్మిట్‌లో సీఎం రేవంత్



## నేటి మాట

డబ్బుతో కొనే వస్తువులను కొనడం మంచిదే కానీ, డబ్బుతో కొనలేని వస్తువులను పోగొట్టుకోవడం మాత్రం మంచిది కాదు



- షేక్స్పియర్

## తెలంగాణలో మందు ఫుల్, మందులు నిల్

–ప్రభుత్వ వైఫల్యంపై హరీష్ రావు విమర్శలు

● గ్రామాల్లో పారిశుధ్య సంక్షోభం: బ్లీచింగ్ పౌడర్‌కే డబ్బుల్లేవన్న హరీష్ రావు ● డెంగ్యూ ముప్పుతో గ్రామాలు అతలాకుతలం: ప్రభుత్వం నిర్లక్ష్యంగా ఉంది ● కేసీఆర్ హయాంలో రూ.300 కోట్లు.. రేవంత్ ఒక్క పైసా ఇవ్వలేదు ● ప్రజలకు మందులే లేవు, యూరియాకు రైతులు క్యూలో” ● తిట్టుడు బంద్ పెట్టి పాలనపై దృష్టి పెట్టు.. లేకపోతే జనాలు తిరగబడతరు జాగ్రత్త : హరీష్ రావు



ప్రభుత్వ వైఫల్యం వల్లే గ్రామాల్లో పారిశుధ్యం పడకేసిందని సిద్దిపేట బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు విమర్శించారు. గ్రామపంచాయతీల్లో బ్లీచింగ్ పౌడర్ చల్లడానికి కూడా డబ్బులు లేవన్నారు. చెత్త సేకరణ చేసే దిక్కులేదని మండిపడ్డారు. ముఖ్యమంత్రి ఒక్కరోజైనా పారిశుధ్యంపై సమీక్ష చేయలేదని ధ్వజమెత్తారు. విషజ్వరాల బారినపడి ప్రజలు అప్పుల పాలవుతున్నారని చెప్పారు. గ్రామ పంచాయతీల నిర్వహణకు కేసీఆర్ ప్రభుత్వం రూ.300 కోట్లు ఇచ్చేందని, రేవంత్ 10 పైసలైనా ఇవ్వలేదని చెప్పారు.

## పథకం ప్రకారమే హత్య..

మేడిపల్లి హత్య కేసులో సంచలన విషయాలు..



మేడిపల్లి పరిధిలోని బాలాజీ హిల్స్‌లో జరిగిన దారుణ హత్య కేసులో సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి. ఐదు నెలల గర్భవతైన స్వాతిని చంపేందుకే.. ఆమె భర్త మహేందర్ రెడ్డి వికారాబాద్ నుంచి హైదరాబాద్ తీసుకొచ్చాడు. ప్రేమించి పెళ్లి చేసుకున్న స్వాతిపై మహేందర్‌కు అనుమానం ఉంది. స్వాతి గర్భవతి అయినప్పటి నుంచి అనుమానం పెంచుకున్నాడు. రెండు నెలల క్రితమే స్వాతిని వికారాబాద్ నుంచి హైదరాబాద్ తీసుకువచ్చాడు. శనివారం తానుంటున్న ఇంట్లో ఓనర్స్ లేకపోవడంతో.. హత్యకు ప్లాన్ చేశాడు. అనుమానం నేపథ్యంలోనే స్వాతిని కిరాతకంగా చంపేశాడు.

## పార్టీ మారిన ఎమ్మెల్యేలు రాజీనామా చేసి గెలవాలి.. కేటీఆర్ సవాలు

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్‌ను కులం, మతం, ప్రాంతం పేరు మీద రాజకీయాలు చేయకుండా, అన్నదమ్ములుగా ఏ పంచాయతీ లేకుండా బ్రహ్మాండంగా అభివృద్ధి చేసి చూపించామని అన్నారు. హిందూ ఆడబిడ్డలకు దసరా కానుకలు, ముస్లిం పేదలకు రంజాన్ తోఫాలు, క్రైస్తవులకు క్రిస్మస్ గిఫ్టులు ఇచ్చి పండుగలకు ప్రాధాన్యతనిచ్చినట్టు తెలిపారు. తెలంగాణకు గుండెకాయగా హైదరాబాద్‌ను కేసీఆర్ మార్చారని, అందుకే 2023లో ఒక్క ఎమ్మెల్యే సీటు కూడా కాంగ్రెస్‌కు రాకుండా, మొత్తం గులాబీ జెండాకే నగర ప్రజలు ఓట్లు వేశారని అన్నారు.

ప్రజల కోసం కాదు, స్వార్థం కోసమే

శేరిలింగంపల్లితో పాటు పార్టీ మారిన మిగతా నియోజకవర్గాల ఎమ్మెల్యేలు ప్రజల కోసం కాకుండా, తమ సొంత లాభం కోసమే కాంగ్రెస్‌లోకి వెళ్లారని కేటీఆర్ ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం నిజంగానే ప్రజలకు మంచి చేసి ఉంటే, ఉప ఎన్నికల్లో పోటీ చేసి మళ్లీ గెలిచి చూపించాలని సవాల్ విసిరారు. ఉత్త టైంపాస్ ముచ్చట్లు చెబుతూ, ఒక రోజు కేసీఆర్ మీద, ఇంకో రోజు తన మీద కేసులంటూ రేవంత్ పిచ్చిగా మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. హైదరాబాద్ మహానగరానికి రేవంత్ రెడ్డి చేసింది ఏమీ లేదని కేటీఆర్ తేల్చి చెప్పారు. నాయకులు మోసం చేసినా, కార్యకర్తలు మాత్రం గులాబీ జెండాను వదల్లేదని ఆయన ప్రశంసించారు.

## వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో హీరో బాలకృష్ణ

వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ లో హీరో బాలకృష్ణ పేరు నమోదు అయింది. యూకేకు చెందిన సంస్థ ఆయన పేరును గోల్డ్ ఎడిషన్ లో చేర్చింది. 50 ఏళ్ల పాటు హీరోగా నటించినందుకు బాలకృష్ణకు గుర్తింపు దక్కింది.

కాగా హీరో నందమూరి బాలకృష్ణ హీరోగా ఎంట్రీ ఇచ్చి ఇటీవల 50 ఏళ్లు పూర్తి చేసుకున్నారు. ఈ 50 ఏళ్ల కాలంలో ఆయన ఎన్నో వైవిధ్యభరితమైన చిత్రాలు చేశారు. బాలనటుడిగా నందమూరి బాలకృష్ణ కొన్ని సినిమాల్లో నటించారు. తాతమ్మ కలతో ఆయన సినిమాల్లోకి తెరంగేట్రం చేశారు. తెలుగులో పౌరాణికం, ఫిక్షన్‌తో పాటు ఫ్యాక్షన్ బ్యాక్ డ్రాప్ సినిమాల్లో నటించి అరుదైన రికార్డు సాధించారు. ఈ మధ్యనే ఆయనకు కేంద్రప్రభుత్వం పద్మభూషణ్ అవార్డు ఇచ్చింది. తాజాగా వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌కు కూడా బాలకృష్ణ ఎక్కారు. దీంతో ఫ్యాన్స్ ఫుల్ ఖుష్ అవుతున్నారు. రాజకీయ నాయకుడిగా కూడా బాలయ్యకు రికార్డు చరిత్రే ఉంది. హిందూపురం నుంచి వరుసగా మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలిచారు.

## ఈ మిషన్ మన దేశానికి ఒక పెద్ద విజయం : శుభాన్షు శుక్లా




భారత వ్యోమగామి కెప్టెన్ శుభాన్షు శుక్లాను రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్ సత్కరించిన విషయం తెలిసిందే. ఆ సందర్భంగా శుభాన్షు శుక్లా మీడియాతో మాట్లాడుతూ..”భారత రక్షణ మంత్రి నన్ను సత్కరించారు. ఈ మిషన్ మన దేశానికి ఒక పెద్ద విజయం అని నేను భావిస్తున్నాను. ఈ మిషన్ విజయం సరైన సమయంలో జరిగింది. ప్రస్తుతం భారతదేశం మానవ అంతరిక్ష యాత్ర లో మిషన్ గగన్యాన్, భారతీయ అంతరిక్షం స్టేషన్, చివరికి చంద్రునిపైకి దిగటం ఉన్నాయి. ఈ మిషన్ నుండి నేను నేర్చుకున్న పాఠాలు ప్రత్యేకమైనవి. అలాగే మా మిషన్లను అమలు చేయడానికి కీలకం అని నిరూపించబడతాయి. ప్రజల్లో ఉత్సాహం, నాపై కురిపించబడుతున్న అపారమైన ప్రేమ నన్ను చాలా సంతోషపరిచే అతిపెద్ద అంశాలుగా మారాయి. అతి త్వరలో, మనం భారత నేల నుండి ఒక భారతీయుడిని పంపాలి. మన ఆశయం చాలా పెద్దదని నేను యువతకు చెప్పాలనుకుంటున్నాను. వాటిని నెరవేర్చడానికి, యువత సహకారం చాలా అవసరం. అంతరిక్ష పరిశోధనల్లో అపారమైన అవకాశాలు ఉన్నాయి. వాటిని ఉత్తమంగా ఉపయోగించుకోవడం దృష్టి కేంద్రీకరించడం యువత ఆలోచన విధానంపై ఉందని ఈ సందర్భంగా శుభాన్షు శుక్ల చెప్పుకొచ్చాడు.

## తెలంగాణలోనూ దొంగ ఓట్లు ఉన్నాయి - మహేశ్ కుమార్ గౌడ్



తెలంగాణలోనూ దొంగ ఓట్లు ఉన్నాయని కాంగ్రెస్ పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. దొంగ ఓట్లతోనే బీజేపీ 8 ఎంపీలను గెలించిందని ఆరోపించారు. లేదంటే ఒక్క ఎంపీ కూడా గెలిచేవారు కాదని అన్నారు. దొంగ ఓట్లు లేకపోతే బండి సంజయ్ కూడా ఎంపీగా గెలిచేవాడు కాదని వ్యాఖ్యానించారు. దేశవ్యాప్తంగా ఓట్ చోరీపై చర్చ జరుగుతున్న వేళ మహేశ్ కుమార్ గౌడ్ చేసిన వ్యాఖ్యలు ఆసక్తికరంగా మారాయి. ఇప్పటికే రాహుల్ గాంధీ దొంగ ఓట్లపై యుద్ధం చేస్తున్నారు. బీజేపీ ఓట్ చోరీకి పాల్పడుతోందని ఆరోపణలు చేస్తున్నారు. ఎన్నికల సంఘాన్ని అడ్డుపెట్టుకుని బీజేపీ ఓట్ల చోరీకి పాల్పడుతోందని విమర్శిస్తున్నారు. కాంగ్రెస్ ఆరోపణలను బీజేపీ ఖండిస్తోంది. ఇక ఇప్పుడు తెలంగాణలోనూ దొంగఓట్లు ఉన్నాయని మహేశ్ కుమార్ గౌడ్ వ్యాఖ్యానించడంతో బీజేపీ ఎంపీలు ఎలా స్పందిస్తారన్నది ఆసక్తికరంగా మారింది.

## స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్లు చట్టపరంగా ఇవ్వాలి : ఆర్ కృష్ణయ్య

స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్లు పార్టీ పరంగా వద్దని చట్టపరంగా ఇవ్వాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు, రాజ్యసభ సభ్యుడు ఆర్ కృష్ణయ్య డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆదివారం బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో బీసీ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ నీలా వెంకటేష్ అధ్యక్షతన జరిగిన సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎంపీ. ఆర్ కృష్ణయ్య మాట్లాడుతూ.. బీసీ రిజర్వేషన్ల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం ఊగిసలాడుతుందని విమర్శించారు. గతంలో బీహార్, తమిళనాడు ప్రభుత్వాలు అనుసరించిన విధానం ఎందుకు అవలంబించడం లేదన్నారు. 42 శాతం రిజర్వేషన్లు అమలుకు అనేక ప్రత్యామ్నాయ మార్గాలు ఉన్నాయని తెలిపారు.

గవర్నర్ చేత ఆర్డినెన్స్ ఆమోదింప చేసి జీవో జారీ చేయాలన్నారు. లేనిపక్షంలో అసెంబ్లీలో మరోసారి బీసీ బిల్లు పాస్ గవర్నర్ కు పంపితే ఆటోమేటిక్ గా పాస్ చేస్తారు. అప్పుడు జీవో జారీ చేసి ఎన్నికలకు వెళ్లాలని ఆయన సూచించారు. 42 శాతం బీసీ రిజర్వేషన్లు చట్ట ప్రకారం అమలు చేయాలని డిమాండ్ చేస్తూ, ఇందిరా పార్క్ వద్ద సోమవారం జరగనున్న సత్యాగ్రహ దీక్షకు అన్ని రాజకీయ పార్టీలు, బీసీ సంఘాలు పెద్ద ఎత్తున పాల్గొని మద్దతు ఇవ్వాలని ఆర్ కృష్ణయ్య కోరారు. కార్యక్రమంలో బీసీ నేతలు గుజ్జ సత్యం, అంజి, నిఖిల్, రాందేవ్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణలో మందు ఫుల్, మందులు నిల్ -ప్రభుత్వ వైఫల్యంపై హరీష్ రావు విమర్శలు

మొదటి పేజీ తరువాయి

సిద్దిపేట జిల్లా జగదేవ్‌పూర్ మండలం తిమ్మాపూర్‌లో కొనతం మహేష్ (34), న్యాయని శ్రావణ్ కుమార్ (16) డెంగ్యూ బారినపడి మరణించారు. ఈ నేపథ్యంలో వారి కుటుంబాలను హరీశ్ రావు పరామర్శించారు. అనంతరం మాట్లాడుతూ.. ‘కొనతం మహేష్, న్యాయని శ్రావణ్ కుమార్ డెంగ్యూతో మరణించడం బాధాకరం. గ్రామంలో దాదాపు 60 కుటుంబాల వారు డెంగ్యూతో హాస్పిటల్లో చికిత్స పొందుతున్నారు. అనేకమంది ప్రైవేట్ ఆస్పత్రిలో డబ్బులు పెట్టి వైద్యం చేసుకునే పరిస్థితి వచ్చింది. కేసీఆర్ ప్రభుత్వంలో పల్లె ప్రగతి కార్యక్రమం చేసి ఊరురా ట్రాక్టర్ ట్రాలీ ఇచ్చి ప్రతి నెల గ్రామపంచాయతీకి నిధులు ఇచ్చేది. నేడు పంచాయతీ సెక్రెటరీలు అప్పుల పాలై సమ్మె ప్రకటించే పరిస్థితి వచ్చింది.

గ్రామపంచాయతీ వర్కర్లకు జీతాలు రావడం లేదు. గ్రామపంచాయతీలో దోమలకు స్ప్రే చేద్దామన్నా, బ్లీచింగ్ పౌడర్ చల్లాలన్నా డబ్బులు లేవు. ట్రాక్టర్లలో డీజిల్ పోయడానికి డబ్బులు లేవు. చెత్త సేకరణ జరగడం లేదు. గ్రామాలంతా అయోమయం, గందరగోళం అయిపోయాయి. ఊర్లకు ఊర్లు మంచాన పడుతున్నాయి. వైరల్ ఫీవర్‌లకే అప్పుల పాలై ప్రజలు రూ.లక్షల్లో ఖర్చు చేసే పరిస్థితి వచ్చింది. ప్రభుత్వ దవాఖానలపై ప్రజలకు నమ్మకం పోయి, వైద్యం కరువైపోయి ప్రైవేట్‌లో లక్షల రూపాయలు ఖర్చు చేస్తున్నారు. రేవంత్ రెడ్డికి మాటలు ఎక్కువ చేతలు తక్కువ.. ఎక్కడైనా ముఖ్యమంత్రి పర్యటించారా? కనీసం పారిశుద్ధ్యంపై సమీక్ష నిర్వహించారా?.

బీఆర్ఎస్ ప్రభుత్వం దోమలు రాకుండా రాష్ట్రమంతా స్పెషల్ డ్రైవ్ నిర్వహించింది. పల్లెల్లో ప్రజలు, హాస్టళ్లలో విద్యార్థులు ఆసుపత్రుల పాలయ్యారు. రైతులు రోడ్లపై పడ్డారు.. ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే మేల్కొని గ్రామపంచాయతీలకు నిధులు విడుదల చేయాలి. గ్రామపంచాయతీలో స్పెషల్ డ్రైవ్ నిర్వహించి విష జ్వరాలు రాకుండా కాపాడే బాధ్యత ప్రభుత్వంపై ఉంది. పట్టణాల్లో, గ్రామాల్లో కనీసం మోరీలు బాగుచేసే పరిస్థితిలో ప్రభుత్వం లేదు. గ్రామ పంచాయతీల నిర్వహణపై చర్చకు ప్రభుత్వం సిద్ధమా అని నేను అడుగుతున్నా. కేసీఆర్ ఉన్నప్పుడు నెలకి రూ.300 కోట్లు గ్రామపంచాయతీలకు ఇచ్చేవారు. రేవంత్ రెడ్డి కనీసం పది పైసలైన ఇచ్చాడా?. మీ ఇంటలిజెన్స్ నెట్‌వర్క్ ఏం చేస్తున్నది. ప్రతిపక్ష నాయకులను ఇబ్బంది పెట్టడమే తప్ప ప్రజల ఇబ్బందులను మీకు చెప్పడం లేదా. నీ పాలన ఎంతసేపూ ప్రతిపక్షాలపై కుట్రలు, కేసీఆర్ ఇబ్బందులు పెట్టడమే తప్ప నువ్వు చేసింది ఏముంది.

యూరియా బస్తాల కోసం రైతులు మబ్బుల మూడు గంటలకు క్యూలో నిలబడే పరిస్థితి వచ్చింది. యూరియా బస్తాలు దొరకడం లేదు. కానీ ఏ ఊరికి పోయినా బెల్ట్ షాపులు మస్తు ఉన్నాయి. మందు మాత్రం ఫుల్లు.. యూరియా మాత్రం నిల్లు. మండలానికి వైన్ షాపు, బార్ షాపు పెడతాడట. కానీ దావఖానలో ప్రజలకు మందులు లేవు. రైతులకు యూరియా సంచులు లేవు. తులం బంగారం దేవుడెరుగు కానీ యూరియా బస్తాలే బంగారం అయ్యాయి. ఒకప్పుడు కేసీఆర్ ప్రభుత్వంలో 26వేల మెట్రిక్ టన్నుల యూరియాను తెచ్చి స్టాక్ పెట్టాం. ఇప్పుడు కనీసం 3 వేల మెట్రిక్ టన్నులు కూడా రాలేదు. కేసీఆర్ ఉన్నప్పుడు ఊరికే లారీలు వచ్చేది. యూరియాని అక్కడే అందించే వాళ్లం. రేవంత్ పాలన రైతులకు కాలరాత్రులను మిగిల్చింది. యూరియా కోసం జాగారాలు చేసే పరిస్థితి ఏర్పడింది. ఒక యూరియా బస్తా దొరికితే లాటరీ దొరికినట్టు అనుకునే పరిస్థితి వచ్చింది.

డెంగ్యూతో మరణించిన యువకుల తల్లిదండ్రుల కడుపుకోతకు ఎవరు బాధ్యులు. ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే యువకులైన మహేష్, శ్రావణ్ చనిపోయారు. వారివి ప్రభుత్వ హత్యలు. ముమ్మాటికి ప్రభుత్వ వైఫల్యం వల్లే చనిపోయారు. రేవంత్ రెడ్డికి తిట్లు తప్ప పరిపాలన చాతకావడం లేదని కాంగ్రెస్ ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి చెప్పాడు. తిట్టుడు బందు పెట్టి పాలనపై దృష్టి పెట్టు రేవంత్ రెడ్డి. లేకపోతే జనాలు తిరగబడతారు జాగ్రత్త.’ అని హరీశ్ రావు అన్నారు.

## 30 మంది ఎమ్మెల్యేల గెలుపు వెనుక మార్వాడీల డబ్బులు : తెలంగాణ విఠల్ సంచలన ఆరోపణలు


మొదటి పేజీ తరువాయి




మార్వాడీల గోడౌన్లలో ఉన్న వేల కోట్ల డబ్బు ఎన్నికల్లోకి ప్రవహించిందని, అందుకే అంతా నోరు మూసుకొని ఉంటున్నారని మండిపడ్డారు. చాలామంది ఎమ్మెల్యేలు ఇప్పటికే వాళ్ళ భూములను మార్వాడీలకు రాసిచ్చారని, త్వరలోనే వారి పేర్లు బయట పెడతానని అన్నారు. కాగా ఇప్పటికే రాష్ట్రంలో ఊపిరి పోసుకుంటున్న మార్వాడీ గో బ్యాక్ ఉద్యమానికి విఠల్ వ్యాఖ్యలు మరింత ఆజ్యాన్ని పోసినట్టు కనిపిస్తున్నాయి.

ఇదిలా ఉంటె ఇటీవల కొంతమంది మార్వాడీ పెద్దలు పలు మీడియా ఛానెల్స్ లో మార్వాడీ గో బ్యాక్ ఉద్యమం గురించి మాట్లాడుతూ.. తాము లేకుండా తెలంగాణలో ఏ ఎలక్షన్ కానీ, ఏ ఉద్యమం కానీ నడవలేదని, మేము అందరికీ సహాయం చేశామని, రాజకీయ నాయకుల అండదండలు ఉన్నాయని పేర్కొనడం కూడా విఠల్ ఆరోపణలు నిజమేనేమో అనిపిస్తున్నాయి.

## పథకం ప్రకారమే హత్య.. మేడిపల్లి హత్య కేసులో సంచలన విషయాలు..



మేడిపల్లి పరిధిలోని బాలాజీ హిల్స్‌లో జరిగిన దారుణ హత్య కేసులో సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి. ఐదు నెలల గర్భవతైన స్వాతిని చంపేందుకే.. ఆమె భర్త మహేందర్ రెడ్డి వికారాబాద్ నుంచి హైదరాబాద్ తీసుకొచ్చాడు. ప్రేమించి పెళ్లి చేసుకున్న స్వాతిపై మహేందర్‌కు అనుమానం ఉంది. స్వాతి గర్భవతి అయినప్పటి నుంచి అనుమానం పెంచుకున్నాడు. రెండు నెలల క్రితమే స్వాతిని వికారాబాద్ నుంచి హైదరాబాద్ తీసుకువచ్చాడు. శనివారం తానుంటున్న ఇంట్లో ఓనర్స్ లేకపోవడంతో.. హత్యకు ప్లాన్ చేశాడు. అనుమానం నేపథ్యంలోనే స్వాతిని కిరాతకంగా చంపేశాడు.

స్వాతిని చంపేసిన అనంతరం ఆమె శరీర భాగాలని మహేందర్ ముక్కలుగా చేశాడు. గర్భవతి అయిన స్వాతి మృతదేహాన్ని రంపంతో కోశాడు. కాళ్లు, చేతులు, తల భాగాలను విడివిడిగా చేశాడు. పొట్ట భాగాన్ని మాత్రం కట్ చేయకుండా ఉంచాడు. కాళ్లు, చేతులు, తల భాగాలను మహేందర్ తన బండిపై తీసుకెళ్లి మూసీలో పడేశాడు. భార్యను చంపి మృతి దేహాన్ని పడవేసి తర్వాత మహేందర్ పోలీసుల ఎదుట లొంగిపోయాడు. మహేందర్ చెప్పిన విషయాలను పోలీసులు కన్ఫర్మ్ చేసుకున్నారు. మూసీలో పడవేసిన మృతదేహాల భాగాల కోసం పోలీసులు గాలిస్తున్నారు. వరద తీవ్రత ఎక్కువగా ఉండటంతో స్వాతి మృతదేహాల భాగాలు ఇంకా లభించలేదు.


భార్యపై అనుమానం, కుటుంబ కలహాల నేపథ్యంలో స్వాతిని మహేందర్ హత్య చేశాడు. భార్యను హత్య చేసేందుకు ముందుగానే ఆక్సా బ్లేడ్ కొనుగోలు చేశాడు. భార్య స్వాతిని గొంతు పిసికి హత్య చేశాడు. భార్యను హత్య చేసిన అనంతరం మహేందర్ మద్యం సేవించాడు. మద్యం మత్తులో ఆక్సా బ్లేడ్‌తో భార్య మృతదేహాన్ని ముక్కలుగా కోశాడు. రెండు చేతులు ఓ సంచిలో.. కాళ్లు, తలని మరొక సంచిలో వేసి మూట కట్టాడు. రెండు మూటల్ని తీసుకువెళ్లి పర్వతాపూర్ మోసీలో పడేశాడు. మృతదేహాల మూటలను పడవేసిన తర్వాత మహేందర్ తన బావకు ఫోన్ చేసి చెప్పాడు. బావ సూచన మేరకు పోలీస్ స్టేషన్లో లొంగిపోయాడు.

## ప్రభుత్వం నుంచి సినిమా పరిశ్రమకు పూర్తి సహకారం ఉంటుంది: సీఎం రేవంత్‌రెడ్డి



ప్రభుత్వం నుంచి సినిమా పరిశ్రమకు పూర్తి సహకారం ఉంటుందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. ముఖ్యమంత్రిని జూబ్లీహిల్స్‌లోని ఆయన నివాసంలో పలువురు సినీ నిర్మాతలు, దర్శకులు కలిశారు. కార్మికుల సమ్మె పరిష్కారానికి సహకరించిన సీఎంకు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ.. “ సినిమా పరిశ్రమలో పని వాతావరణం బాగుండాలి. త్వరలో సినీ కార్మికులను కూడా పిలిచి మాట్లాడతా. పరిశ్రమలోకి కొత్తగా వచ్చే వారికి నైపుణ్యాలు పెంచేలా చర్యలు తీసుకోవాలి. నైపుణ్యాల పెంపు కోసం కార్పస్ ఫండ్ ఏర్పాటు చేస్తే బాగుంటుంది. స్కిల్ యూనివర్సిటీలో సినీ పరిశ్రమ కోసం కావాల్సిన ఏర్పాట్లు చేస్తాం. పరిశ్రమలో వివాదం వద్దనే కార్మికుల సమ్మె విరమణకు చొరవ చూపించాను” అని సీఎం అన్నారు.తెలంగాణ ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ దిల్ రాజు, నిర్మాతలు అల్లు అరవింద్, డి.సురేష్ బాబు, జెమిని కిరణ్, స్రవంతి కిషోర్, నవీన్ ఎర్నేని, వంశీ, బాపినీడు, డీవీవీ దానయ్య, చెరుకూరి సుధాకర్, సాహు, అభిషేక్ అగర్వాల్, విశ్వప్రసాద్, అనిల్ సుంకర, శరత్ మరార్, ఎన్వీప్రసాద్, దర్శకులు త్రివిక్రమ్ శ్రీనివాస్, బోయపాటి శ్రీను, సందీప్‌రెడ్డి వంగా, వంశీ పైడిపల్లి, అనిల్ రావిపూడి, వెంకీ కుడుముల తదితరులు సీఎంను కలిసిన వారిలో ఉన్నారు.

## దేవుడు మంచి డిజైనర్.. నేచర్ మంచి గురువు.. మనం మంచి స్టూడెంటా కాదా అనేది ప్రశ్న



హైదరాబాద్‌లో జరిగిన బయోడిజైన్ ఇన్నోవేషన్ సమ్మిట్‌లో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖ్య ప్రసంగం చేశారు. జీవవిజ్ఞానం, వైద్య రంగం, ఆవిష్కరణల ప్రాధాన్యం గురించి ఆయన విశ్లేషిస్తూ తెలంగాణను ప్రపంచ స్థాయి కేంద్రంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలను వివరించారు. “దేవుడు ఒక మంచి డిజైనర్, ప్రకృతి మంచి గురువు. మనం మంచి విద్యార్థులమా కాదా అనేది ప్రశ్న,” అని సీఎం రేవంత్ అన్నారు. జీవశాస్త్రం, వైద్య రంగంలో ప్రకృతినే మనకు ఉత్తమ గురువుగా తీసుకోవాలని, మనం చేసే పరిశోధనల్లో తప్పులు చేయకుండా ముందుకు సాగాలని సూచించారు. కృత్రిమ మేధస్సు (ఏఐ) కూడా బయోడిజైన్‌కు మంచి ఉదాహరణ అని, సహజ మెదడును ఆధారంగా తీసుకుని మానవులు కృత్రిమ మెదడును సృష్టించారని తెలిపారు.

“మేము తెలంగాణ రైజింగ్ 2047 అనే ప్రయాణాన్ని ప్రారంభించాం. 2034 నాటికి తెలంగాణను 1 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా, 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దడమే మా లక్ష్యం” అని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. హైదరాబాద్ ఇప్పటికే ఫార్మా, బయోటెక్, లైఫ్ సైన్సెస్, మెడ్‌టెక్ రంగాల్లో దేశంలో ముందంజలో ఉందని సీఎం తెలిపారు. సుల్తాన్‌పూర్‌లో 302 ఎకరాల్లో ఏర్పాటు చేసిన దేశంలోనే అతిపెద్ద మెడికల్ డివైసెస్ పార్క్‌లో 60కి పైగా దేశీయ, అంతర్జాతీయ కంపెనీలు పనిచేస్తున్నాయని చెప్పారు. డయాగ్నస్టిక్ పరికరాలు, ఇమేజింగ్ టెక్నాలజీలు, ఇంప్లాంట్లు, శస్త్రచికిత్స పరికరాలు, డిజిటల్ హెల్త్ సొల్యూషన్స్‌లో పెట్టుబడులు వస్తున్నాయని వివరించారు.

స్థానిక స్టార్టప్‌లు, MSMEలు కూడా గ్లోబల్ కంపెనీలతో కలసి పనిచేస్తున్నాయని, ప్రభుత్వం పూర్తిగా మద్దతు ఇస్తుందని సీఎం రేవంత్ భరోసా ఇచ్చారు. అవసరమైన సహకారాన్ని అందిస్తామని, డేటా గోప్యతను కాపాడుతూ ప్రజల ఆరోగ్య సేవలకు కావాల్సిన సమాచారం అందుబాటులో ఉంచుతామని తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా పన్నులు, యుద్ధాలు, వాణిజ్య పరమైన అడ్డంకులు కనిపిస్తున్నప్పటికీ, ఆవిష్కరణలకు తెలంగాణే సరైన వేదిక అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. “మనందరం కలసి పనిచేసి మానవాళిని మరింత ఆరోగ్యంగా మార్చడానికి కృషి చేద్దాం” అని ఆయన పిలుపునిచ్చారు.

## మనలో మనం ఆ పని చేయకూడదు.. సొంత పార్టీ సోషల్ మీడియాపై ఈటల సంచలన వ్యాఖ్యలు




స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్లేందుకు రేవంత్ రెడ్డి సర్కార్ భయపడుతోందని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ విమర్శించారు. ఓటమి భయంతోనే బీసీ రిజర్వేషన్ల అంశాన్ని సాకుగా చూపుతోందన్నారు. ఎన్నికలను కాలయాపన చేసేందుకే సాకులు వెతుక్కుంటోందని ఆరోపించారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో ఇవాళ హైదరాబాద్ బైరామాల్ గూడలో బీజేపీ సోషల్ మీడియా, ఐటీ వర్క్ షాప్ లో ఈటల రాజేందర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఆయన.. అసెంబ్లీ, జిల్లా పరిషత్, మండల పరిషత్, గ్రామ పంచాయతీలు సమగ్రంగా పనిచేస్తేనే నిజమైన గ్రామ స్వరాజ్యం సిద్ధించినట్లు అన్నారు. కానీ అధికారంలోకి వచ్చి ఇన్ని రోజులవుతున్నా స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహించకుండా కాంగ్రెస్ ప్రభుత్వం జాప్యం చేస్తోందని దుయ్యబట్టారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 73, 74 ప్రకారం స్థానిక సంస్థల అభివృద్ధి కొనసాగించాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉందన్నారు. గ్రామాల్లో రోడ్లు, శ్మశానవాటికలు, అంగన్‌వాడీ భవనాలు, గ్రామపంచాయతీ భవనాలు, రైతు వేదికలు ఇవన్నీ కేంద్ర ప్రభుత్వం నిధులతోనే నిర్మాణమయ్యాయి. కానీ ‘సొమ్ము ఒకరిది, సోకు ఒకరిది’ అన్నట్లు, కేంద్రం ఇచ్చిన నిధులను గత బీఆర్ఎస్ ప్రభుత్వం, ఇప్పుడు కాంగ్రెస్ తమవిగా చెప్పుకుంటున్నాయని విమర్శించారు. స్మార్ట్ సిటీ ప్రాజెక్ట్ కింద కేంద్ర ప్రభుత్వం నిధులు ఇస్తోంది. గ్రామీణ ప్రాంతాల్లో అనేక అభివృద్ధి కార్యక్రమాలు కేంద్ర నిధులతోనే జరుగుతున్నాయన్నారు. అందుకే అభివృద్ధి కొనసాగాలంటే, రానున్న ఎన్నికల్లో ప్రజలు బీజేపీకి ఓటు వేయాలనీ మీరందరూ ప్రజలను చైతన్యవంతం చేయాలన్నారు.

మనలో మనమే దాడి చేసుకుంటే ఎలా?:

సోషల్ మీడియా రెండు వైపులా పదునున్న కత్తిలాంటిదని దీన్ని శత్రువులపై ప్రయోగించాలని తప్ప మనలో మనమే విభజన చేసుకోవడానికి వాడకూడదని ఈటల అన్నారు. సోషల్ మీడియా, ఐటీ, మీడియా పాత్ర చాలా ముఖ్యమైనదని అబద్ధాలు, మోసాల మీద బతికే వారిని బట్టబయలు చేసేది సోషల్ మీడియానే అన్నారు. రాష్ట్రంలో మొన్నటిదాకా పాలించిన బీఆర్ఎస్ ప్రభుత్వంలోని చీకటి అధ్యాయం ప్రజలు ఇప్పటికీ మరిచిపోలేదు. ఈ పరిస్థితుల్లో ప్రజల పరిస్థితి నడిరోడ్డులో చౌరస్తాలో నిలబడినట్లుగా ఉంది. వారికి మార్గదర్శనం చేయాల్సిన బాధ్యత సోషల్ మీడియా, మీడియాదేనని చెప్పారు. సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉండటానికి సమాచారం తెలిసి ఉండటంతో పాటు సత్వరం స్పందించే నైపుణ్యం, క్రియేటివిటీ ఉండాలని ఈటల అన్నారు. తక్కువ సమయంలో, తక్కువ లైన్లలో ఎక్కువ కంటెంట్ సృష్టించగలిగే వారే సమర్థవంతమైన యోధులు అన్నారు.

# నిజామాబాద్ మెడికల్ కాలేజీలో ర్యాగింగ్ కలకలం..8మంది అరెస్ట్



నిజామాబాద్, 24 ఆగష్టు (క్రాంతి న్యూస్): ప్రభుత్వ మెడికల్ కాలేజీలో ర్యాగింగ్ కలకలం చోటు చేసుకుంది. కాలేజీలోని సీనియర్లు జూనియర్లను ర్యాగింగ్ చేసి దారుణంగా కొట్టారు. ఎంబీబీఎస్ నాలుగో సంవత్సరం చదువుతున్న విద్యార్థి రాహుల్ రెడ్డిని సీనియర్లు ర్యాగింగ్ చేశారు. 2020 బ్యాచ్‌కు చెందిన సీనియర్లు ఇంటర్న్‌షిప్ చేస్తూ అదే కాలేజీలో ఉండి రాహుల్ రెడ్డిని ర్యాగింగ్ చేశారు.

రాహుల్ పోస్టింగ్‌కు వెళ్లినా సీనియర్ ఆబ్సెంట్ వేశారు. దీని గురించి మాట్లాడటానికి రాహుల్ రెడ్డి వెళ్లగా పది మంది సీనియర్లు అతడిపై దాడి చేశారు. తనకు జాండిస్ వచ్చినా, రిపోర్టులు చూపించినా సీనియర్లు వదల్లేదని బాధితుడు ఆవేదన వ్యక్తం చేశాడు. దాడికి పాల్పడిన సీనియర్ హౌస్ సర్జన్లపై చర్యలు తీసుకోవాలని జూనియర్లు డిమాండ్ చేస్తున్నారు. ర్యాగింగ్ చేసినవారిలో పవన్, శ్రవణ్, అభినవ్ పెద్ది, సాక్షి హృదలయ్ పాల్, తదితరులన్నారన్నారు. దాడి చేసినవారిపై పోలీసులు కేసు నమోదు చేశారు.

# అడవిలో భార్యను చంపి కాల్చిన భర్త



పెద్ద కొత్తపల్లి, 24 ఆగష్టు (క్రాంతి న్యూస్): భార్యను అడవిలో హతమార్చి కాల్చి వేసిన భర్త సంఘటన నాగర్ కర్నూల్ జిల్లా లో చోటు చేసుకుంది. పెద్ద కొత్తపల్లి పోలీసులు భర్త పై కేసు నమోదు చేసి నమోదు దర్యాప్తు జరుపుతున్నారు. పెద్ద కొత్తపల్లి మండల పరిధిలోని సాతాపూర్ మారేడు మాన్ దీన్నె అడవి ప్రాంతంలో భార్యను హత్య చేసి కాల్చి చంపిన సంఘటన చోటుచేసుకుంది. స్థానిక పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఇలా ఉన్నాయి. లింగాల మండలం కొత్త రాయవరం గ్రామానికి చెందిన శ్రీశైలం అనే యువకుడు 2014 లో మహబూబ్ నగర్ కు చెందిన శ్రావణి అనే అమ్మాయిని ప్రేమ వివాహం చేసుకున్నాడు. దీంతో వీరికి బాబు, కూతురు ఉన్నారు.

ఇద్దరి మధ్య గత కొంతకాలంగా మనస్పర్థలు ఉండడంతో శ్రావణి మహబూబ్ నగర్ లో పిల్లలతో ఉంటుంది. ఈనెల 21వ తేదీన భర్త శ్రీశైలం మహబూబ్ నగర్ వెళ్లి భార్యతో బైక్ పై సోమశిల కు వెళ్దామని మాయమాటలు చెప్పి పెద్దకొత్తపల్లి మండలం సాతాపూర్ మారేడు మాన్ దీన్నె అడవి ప్రాంతంలోకి తీసువెళ్లాడు. అక్కడ శ్రావణిని హత్య చేసి కాల్చి చంపాడు. దీంతో శ్రావణి తండ్రి మహబూబ్ నగర్ టూ టౌన్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయడంతో పోలీసులు శ్రీశైలాన్ని అదుపులోకి తీసుకొని విచారించారు. శ్రావణిని తానే చంపానని హత్య చేసిన స్థలాన్ని చూపించాడు. తండ్రి ఫిర్యాదు మేరకు మహబూబ్ నగర్ టూ టౌన్ పోలీసులు ఫిర్యాదు చేసి కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు పోలీసులు తెలపారు.

# భార్య చేతిలో చావు దెబ్బలు తిన్న భర్త



సత్తుపల్లి, 24 ఆగష్టు (క్రాంతి న్యూస్): ఖమ్మం జిల్లా పెనుబల్లి మండలం వీ.ఎం.బంజర్ పంచాయతీ పరిధిలోని జంగాల కాలానికి చెందిన 51. ఏళ్ల గంగారాం తన భార్య చేతిలో చావు దెబ్బలు తిన్న సంఘటన ఆలస్యంగా ఆదివారం వెలుగులోకి వచ్చింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం వీయం.బంజర్ పంచాయతీ పరిధిలోని జంగాలు కాలనీకి చెందిన గంగారాం, లక్ష్మి ఇద్దరు దంపతులు జంగాల కాలనీలో గత 35 ఏళ్లుగా నివాసం ఉంటున్నారు. అయితే గంగారాం మద్యానికి బానిస కావటంతో గత కొంతకాలంగా భార్యాభర్తల మధ్య తరుచూ గొడవలు జరుగుతున్నాయి. రెండు రోజుల క్రితం లక్ష్మి తనకు దెయ్యం పట్టిందని, పెద్ద పెద్దగా కేకలు వేస్తూ భర్త పడుకున్న సమయంలో నోటిలో గుడ్డలు కుక్కి చితక కొట్టింది. చేతులతో, కర్రతో దాడి చేసింది. భార్య దాడితో తీవ్రంగా గాయపడి కేకలు వేయడంతో బంధువులు గమనించి గంగారాంను హాస్పిటల్ కు తరలించారు.

తన భార్య తనను తీవ్రంగా కొట్టిందని, చిత్ర హింసలకు గురి చేసిందని, నోట్లో గుడ్డలు కుక్కి చేతులు విరిచి ఇనుప రాడ్డుతో దాడికి పాల్పడింది అని వీ.ఎం.బంజర్ పోలీస్ లకు భర్త గంగారాం ఫిర్యాదు చేశాడు. బాధితుడి ఫిర్యాదుతో భార్య లక్ష్మి పై పోలీసులు పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. అయితే గంగారాంకు పక్కటెముకలు విరిగి తీవ్ర గాయాలు అవ్వటంతో చికిత్స నిమిత్తం ఖమ్మం తరలించారు.

# వాకింగ్ చేస్తుండగా బొలెరో ఢీకొని బాలిక మృతి



మక్తల్, 24 ఆగష్టు (క్రాంతి న్యూస్): వాకింగ్ చేస్తుండగా బొలెరో వాహనం ఢీకొని ఓ బాలిక మృతి చెందిన ఘటన మక్తల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని సంగంబండ గ్రామ సమీపంలో ఆదివారం రాత్రి జరిగింది. వివరాల్లోకి వెళ్తే మక్తల్ మండలం దాసరపల్లి గ్రామానికి చెందిన కుటుంబం సంగంబండ వాగు శివారులోని బీరప్ప దేవాలయం (మఠం) దగ్గర నివాసముంటుంది. రాత్రి భోజనం అనంతరం కుటుంబ సభ్యులు రోడ్డుపై వాకింగ్ చేస్తుండగా మక్తల్ నుండి సరుకులు తీసుకెళ్తున్న బొలెరో వాహనం వేగంగా దూసుకొచ్చి వారిని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో శివలీల (16) తలకు తీవ్ర గాయాలు కావడంతో అక్కడికక్కడే మృతి చెందింది. ప్రమాదంపై కేసు నమోదు చేసుకుని పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# చేపల వేటకు వెళ్లి వ్యక్తి మృతి



చిన్నచింతకుంట, 24 ఆగష్టు (క్రాంతి న్యూస్): చేపల వేటకు వెళ్లి వస్తానని ఇంట్లో నుంచి వెళ్లిన వ్యక్తి వరద బురదలో ఇరుక్కొని మృతి చెందిన ఘటన ఊక చెట్టు వాగు చెక్ డ్యామ్ లో చోటుచేసుకుంది. ఎస్ఐ రామ్ లాల్ నాయక్ తెలిపారు వివరాల ప్రకారం.. మండల కేంద్రానికి చెందిన ఎస్.రాము వయస్సు 39 మేస్త్రి పని చేసుకుంటూ జీవనం సాగించేవాడు. చిన్న చింతకుంట శివారులోని ఊకచెట్టు వాగు చెక్ డ్యామ్ లో చేపలు పడుతుండగా ప్రమాదవశాత్తు కాలు జారీ వరద నీటిలో మునిగి ఊపిరిరాడక మృతి చెందాడు. భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి.. శవ పరీక్ష నిమిత్తం ఆత్మకూర్ ప్రభుత్వ ఆసుపత్రికి మృతదేహాన్ని తరలించారు. మృతునికి భార్య, ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు.

# కరెంటు షాక్‌తో పాడి గేద మృతి..



బచ్చన్నపేట, 24 ఆగష్టు (క్రాంతి న్యూస్): మండల కేంద్రంలోని పాతూరి రాజిరెడ్డి పాడి గేదే కరెంట్ షాక్ తో మృతి చెందింది. రైతు రాజిరెడ్డి విలపిస్తూ విద్యుత్ సబ్ స్టేషన్ వెనకాల గల కాలి స్థలంలో గడ్డిమేస్తుండగా హఠాత్తుగా 11 కెవి విద్యుత్ వైరు గేదె మీద పడడంతో అక్కడికక్కడే మృతి చెందింది. గేద విలువ సుమారు 1,20,000 ఉంటుందని రైతు విలపించాడు. వెటర్నరీ డాక్టర్ వచ్చి గేదెను పరిశీలించి వెళ్లారు. కాగా నా యందు దయతలచి గేదె నిండు సుడితో ఉన్నది అని పరిహారం ఇప్పించగలగిని కోరాడు.

# అంతర్ జిల్లా దొంగ అరెస్ట్.. సొత్తు స్వాధీనం



జగదేవపూర్, 24 ఆగష్టు (క్రాంతి న్యూస్): అంతర్ జిల్లా దొంగను అరెస్టు చేసి దొంగ వద్ద సొత్తును స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై కృష్ణరెడ్డి తెలిపారు. ఆదివారం జగదేవపూర్ మండలంలోని పీర్లపల్లిలో ఈనెలలో జరిగిన దొంగతనాలు గురించి దర్యాప్తు చేస్తుండగా చత్తీస్గఢ్ కు చెందిన రాహుల్ అనే వ్యక్తి దొంగతనాలు చేశాడని సీసీ కెమెరాలు ద్వారా గుర్తించి అతన్ని పట్టుకొని విచారించారు. ఈ సందర్భంగా పోలీసులు విలేకరుల సమావేశం నిర్వహించి వివరాలు వెల్లడించారు. నిందితుడు చత్తీస్గఢ్ కు చెందిన రాహుల్ సిద్దిపేట జిల్లాలో ఐదు, మహబూబ్నగర్ జిల్లాలో రెండు దొంగతనాలు చేసినట్లు ఒప్పుకున్నాడు. నిందితుడు రాహుల్ జులాయిగా తిరుగుతూ పాత ఇనుప సామాను ఏరుకొని జీవిస్తూనే వాడని, జల్సాలకు డబ్బులు సరిపోకపోవడంతో తాళం వేసి ఉన్న ఇళ్లల్లో చోరీ చేసి వంట సామాన్లు ఇతర వస్తువులు, బైకులను దొంగతనాలు చేసేవాడని తెలిపారు. ఈ దొంగను పట్టుకున్న జగదేవపూర్ పోలీసులు అతని వద్ద నుండి ఒక బైకు అతడు దొంగతనం చేసిన ఇత్తడి, అల్యూమినియం సామాన్లు ఒక ఫోను స్వాధీనం చేసుకుని అతని అరెస్టు చేసి జ్యుడీషియల్ రిమాండ్ నిమిత్తం గజ్వేల్ కోర్టులో హాజరుపరిచారు. దొంగని పట్టుకోవడంలో చాకచక్యంగా వ్యవహరించిన ఖాజా, సోమయ్య ,సత్యనారాయణను ఉన్నతాధికారులు అభినందించారు.

# “నన్ను ఎందుకు వదిలేశావ్ నిక్కీ”

## భార్యను హత్య చేసిన తరవాత ఇన్‌స్టాలో భర్త నట విశ్వరూపం



వెబ్ డెస్క్, 24 ఆగష్టు (క్రాంతి న్యూస్): అదనపు కట్నం కోసం నోయిడాలో భర్త భార్యను బతికుండగానే పెట్రోల్ పోసి హత్య చేసిన ఘటన సంచలనంగా మారిన సంగతి తెలిసిందే. నోయిడాకు చెందిన విపిన్ అనే వ్యక్తి తన భార్య నిక్కీ 26ను అత్యంత దారుణంగా హతమార్చడం సంచలనంగా మారింది. పోలీసులు నింధితున్ని అదుపులోకి తీసుకునే ప్రయత్నం చేయగా వారిపైనే కాల్పులు జరిపాడు. దీంతో పోలీసులు అతడి కాలిలో బుల్లెట్ దింపి అరెస్ట్ చేశారు. నిందితున్ని ఎన్కౌంటర్ చేయాలంటూ పెద్ద ఎత్తున డిమాండ్లు వినిపిస్తున్నాయి. ఈ క్రమంలో హత్య తరవాత అతడి ఇన్ స్టాగ్రామ్ పోస్ట్ వైరల్ అవుతోంది. భార్యను హత్య చేసి అనంతరం అతడు ఇన్ స్టాలో మసలికన్నీరు కార్చడం అందరినీ ఆశ్చర్యపరుస్తోంది.

అరెస్టుకు కొన్ని గంటల ముందే నిందితుడు... నా భార్య నన్ను విడిచిపెట్టి వెళ్లిపోయింది కాబట్టి ప్రపంచం నన్ను హంతకుడు అని పిలుస్తుంది. ఏం జరిగిందో నువ్వు నాకు ఎందుకు చెప్పలేదు? నన్ను కూడా నీతో తీసుకెళ్లకుండా ఎందుకు వదిలేశావు. ఇలా ఎందుకు చేశావు? ప్రపంచం నన్ను కిల్లర్ అని పిలుస్తుంది నిక్కీ అంటూ తన పోస్టులో ఎమోషనల్ అయ్యాడు. భార్యను హత్య చేసినట్టు పోలీసులు అన్ని ఆధారాలు సేకరించిన తరవాత సైతం ప్రజలను, పోలీసులను తప్పుదోవ పట్టించేందుకు నిందితుడు ఎమోషనల్ పోస్ట్ పెట్టడం అందర్నీ ఆశ్చర్యపరుస్తోంది. మరోవైపు పోలీసుల నుండి తప్పించుకునేందకు వారిపైనే కాల్పులు జరపడం అతడి క్రూరమైన మైండ్ సెట్ కు అద్దం పడుతోంది.

# మోసం చేసిన సర్కారు.. తాడోపేడో తెల్చుకుందాం మందకృష్ణ మాదిగ



జహీరాబాద్, 24 ఆగష్టు (క్రాంతి న్యూస్): రాష్ట్రంలోని 50 లక్షల పెన్షనర్లకు 20 నెలలుగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రేవంత్ రెడ్డి మోసం చేస్తున్నారని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ తీవ్ర స్థాయిలో ఆరోపించారు. అధికారం చేపట్టి 20 నెలలవుతున్న ఇచ్చిన హామీ అమలు చేయకుండా పెన్షనర్లను మోసం చేస్తున్న ప్రభుత్వంతో తాడోపేడో తేల్చుకుందామని ఆయన హెచ్చరించారు. సెప్టెంబర్ 9న హైదరాబాదులో నిర్వహించ పెన్షనర్ల బహిరంగ సభకు భారీ సంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని జహీరాబాద్ పట్టణంలో ఏర్పాటు చేసిన పెన్షనర్ల బహిరంగ నియోజకవర్గ సన్నాహక సదస్సును ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ.. 20 నెలల నిర్లక్ష్యానికి మూల్యం చెల్లించక తప్పదన్నారు. ఈ సందర్భంగా ఆరోగ్యశ్రీ, పెన్షన్ల పెంపు, రేషన్ బియ్యం పెంపు తదితర సంక్షేమ పథకాల కోసం తాను చేసిన పోరాటం, దాని నేపథ్యాలను పేపర్, ఆడియో క్లిప్పింగ్స్ లతో సభకు వివరించి తన పోరాటపటిమను వివరించారు. విపక్షాల అసమర్థత, అధికార కరపక్షం నిర్లక్ష్యంతో పేదల సమస్యలు గుర్తు రావని, హామీలను పట్టించుకోరని మండిపడ్డారు. తను ఎప్పుడూ.. అణగారిన వర్గాల పక్షంలోనే పోరాడుతానన్నారు. ఇక్కడ అన్ని వర్గాల వారికి సేవ చేసే అవకాశం తనకు కలుగుతుందన్నారు. ఎమ్మార్పీఎస్ అందరికీ భరోసానిచ్చే బ్రాండ్ అని స్పష్టం చేశారు. ప్రభుత్వం పెన్షనర్ల పట్ల చేస్తున్న మోసాన్ని ఎండగట్టేందుకే బలమైన ఉద్యమాన్ని నిర్మిస్తున్నామన్నారు. వికలాంగులకు రూ.6000తో పాటు వితంతువులు, ఒంటరి మహిళలు, వృద్ధులు ఇతర పెన్షన్లన్ని డబుల్ చేసేంతవరకు పోరాటం ఆగదన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ వ్యాప్తంగా వికలాంగులు, పెన్షనర్లందరూ భారీ సంఖ్యలో తరలివచ్చారు. ఈ సందర్భంగా విపక్ష పార్టీ నేతలు, పనులు, పెన్షనర్లు మందకృష్ణ మాదిగను మాలలు, శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీలు, ఎమ్మార్పీఎస్, పెన్షనర్లు సంఘం నేతలు అబ్రహం మాదిగ ఉల్లాస్ మాదిగ జయరాజ్, నర్సింలు, రామరవి కిరణ్, జ్యోతి, నారాయణ, విశ్వనాథ్ యాదవ్, జైరాజ్ మాదిగ, మైకల్ మాదిగ, రవికుమార్, నిర్మల్ మాదిగ, రాజు, మనోజ్, నగేష్, యేసప్ప, రాజేందర్, సింగితం రాజు, తదితరులు పాల్గొన్నారు.

# నలుగురు పేకాట జూదరుల అరెస్ట్



జహీరాబాద్, 24 ఆగష్టు (క్రాంతి న్యూస్): జహీరాబాద్ పట్టణ పరిధిలో పేకాట స్థావరాలపై పట్టణ పోలీసులు దాడులు నిర్వహించి నలుగురిని అరెస్ట్ చేశారు. 52 పేకాట ముక్కలను స్వాధీనం చేసుకున్నారు. పొలాల వద్ద కొందరు వ్యక్తులు పేకాట జూదం ఆడుతున్నట్లు అందిన విశ్వసనీయ సమాచారం మేరకు నిర్వహించామని పేర్కొన్నారు. పోలీసులను చూసి ముగ్గురు జూదరులు తప్పించుకున్నారన్నారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్న వ్యక్తుల సమాచారం పోలీసులకు అందించి సహకరించాలని ఆయన కోరారు. అదేవిధంగా డ్రంక్ అండ్ డ్రైవ్ చెకింగ్లు నిర్వహించి, బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తున్న పలువురిపై చర్యలు తీసుకున్నారు. ఈ దాడుల్లో ఎస్ఐ. తోపాటు సిబ్బంది పాల్గొన్నారు.

## తిరుపతి వెళ్లే విమానంలో సాంకేతిక లోపం.. మూడుసార్లు టేకాఫ్ అయ్యి.. రన్‌వేపైకే రిటర్న్!




ఏపీ , 24 ఆగస్టు (క్రాంతి న్యూస్ ): హైదరాబాద్ నుంచి తిరుపతికి వెళ్లాల్సిన విమానంలో సాంకేతిక లోపం తలెత్తింది. శంషాబాద్ రాజీవ్‌గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి బయల్దేరిన అలయన్స్ ఎయిర్‌లైన్స్ విమానం టెక్నికల్ ఇష్యూ కారణంగా టేకాఫ్ అయిన కొద్దిసేపటికే మళ్లీ ల్యాండ్ అయ్యింది. ఇలా ఒక్కటి కాదు.. వరుసగా మూడు సార్లు జరగడంతో ప్రయాణికులు భయాందోళనలకు గురయ్యారు. శంషాబాద్ ఎయిర్‌పోర్టు నుంచి అలయన్స్ ఎయిర్‌లైన్స్ విమానం టేకాఫ్ అయిన వెంటనే ఏదో సాంకేతిక లోపం ఉన్నట్లుగా పైలట్ గమనించాడు. వెంటనే అప్రమత్తమైన పైలట్ మళ్లీ ల్యాండ్ చేశారు. అలా వరుసగా మూడుసార్లు ప్రయత్నించినప్పటికీ సేమ్ సీన్ రిపీట్ అయ్యింది. దీంతో అరగంటకు పైగా విమానం రన్‌వేపైనే చక్కర్లు కొట్టింది. చివరకు సాంకేతిక లోపం కారణంగా విమానాన్ని టేకాఫ్ చేయలేకపోతున్నామని ఎయిర్‌లైన్స్ సిబ్బంది అనౌన్స్ చేశారు. ఆ సమయంలో విమానంలో దాదాపు 37 మంది ప్రయాణికులు ఉన్నారు. ఈ హఠాత్పరిణామంతో వారంతా కంగారు పడిపోయారు. అయితే ప్రయాణికుల భద్రతకు ఎటువంటి ప్రమాదం లేదని ఎయిర్‌లైన్స్ అధికారులు నమ్మకం కల్పించారు. దీంతో ప్రయాణికులు ఊపిరి పీల్చుకున్నారు.

## డొక్కా సీతమ్మ జీవిత చరిత్రపై...



పి.గన్నవరం, 24 ఆగస్టు (క్రాంతి న్యూస్ ): అపర అన్నపూర్ణగా ప్రసిద్ధి గాంచిన డొక్కా సీతమ్మ జీవి త చరిత్ర ను ఇప్పటికే వివిధ రూపాల్లో తెరకెక్కిం చారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వాలు పలు తరగతుల పాఠ్య పుస్తకాల్లో ప్రచురిం చారు. తాజాగా గౌరి ప్రసాద్ మీడియా బ్లాక్అండ్‌వైట్ మూవీ మార్క్ సంస్థ అన్నపూర్ణతల్లి బువ్వమ్మ పేరుతో డాక్యుమెంటరీని చిత్రీకరిస్తున్నారు. డైరెక్టర్ సురేష్ లంకలపల్లి నూతన నటీనటులతో పలు దృశ్యాలను ఆదివారం డాక్టర్ బీఆర్ అంబే ద్కర్ కోనసీమ జిల్లా పి.గన్నవరం మండలంలోని లంకలగన్న వరంలో గోదావరి తీర ప్రాంతంలో చిత్రీకరించారు. దర్శకుడు సురేష్ మాట్లాడుతూ డొక్కా సీతమ్మ అడిగినవారికి లేదనకుండా అన్నం వండి వడ్డించేవారని.. ఆమె జీవిత విశేషాలు, అపురూప ఘట్టాలను తెరకెక్కిస్తున్నామన్నారు. 2రోజులు పాటు లంకలగన్న వరంలో డొక్కా సీతమ్మ నివా సం, గోదావరి నదిపరివాహక ప్రాంతాలతో పాటు పశ్చిమ గోదావరి జిల్లా ఆచంట మండ లం ఆయో ధ్యలంకలో పలు సన్నివేశాలను చిత్రీకరిస్తామని చెప్పారు. ఈ డాక్యుమెంటరీకి నిర్మాతగా సీరాజ్, ఖాదర్ వ్యహ రించగా సింహరాశి డైరెక్టర్ సముద్ర, షిలిక లేనౌజా, ఆదిల్, రమేష్, కుసుమ తదితర నూత న నటులు నటిస్తున్నారని.. సంగీతం సాకేత్‌వేణి అందించగా ఆర్య సాయి కృష్ణ కెమెరామెన్‌గా పనిచేస్తున్నారని తెలిపారు. డాక్యుమెంటరీని అక్టోబర్‌లో విడుదల చేస్తామని ఎగ్జిక్యూటివ్ మేనేజర్ పి.శ్రీనివాస్ స్పష్టం చేశారు.

## కోదండరామాలయంలో శాస్త్రోక్తంగా పవిత్ర ప్రతిష్ట



ఏపీ , 24 ఆగస్టు (క్రాంతి న్యూస్ ):ఒంటిమిట్ట కోదండరామస్వామి ఆలయం లో పవిత్రోత్సవాలు వైభవంగా కొనసాగుతోంది. ఆదివారం పవిత్ర ప్రతిష్ట శాస్త్రోక్తంగా జరిగింది. సీతాలక్ష్మణ సమేత శ్రీరాముల ఉత్సవర్లను యాగశాలకు వేంచేపు చేశారు. అక్కడ విష్వక్సేనారాధన, పుణ్యహావచనం, బలిహరణ,శాత్తుమొర, నివేదన, కుంభారాధన, ఉక్తహెూమాలు నిర్వహించారు. అనంతరం యాగశాలలో పవిత్రమాలలకు ఉపచారాలు నిర్వహించి ప్రదక్షిణగా సన్నిధికి వేంచేపు చేశారు. ధ్రువమూర్తులకు, కౌతుకమూర్తులకు, స్నపనమూర్తులకు, బలిమూర్తులకు, విష్వక్సేనులవారికి, ద్వారపాలకులకు, గరుడాళ్వార్‌కు, యాగశాల హెూమగుండాలకు, బలిపీఠానికి, ధ్వజ స్తంభానికి పూజలు నిర్వహించారు.

## సరైన సమయంలో రాజకీయాల్లోకి వస్తా.. నారా రోహిత్ కీలక వ్యాఖ్యలు



ఏపీ , 24 ఆగస్టు (క్రాంతి న్యూస్ ):నారా రోహిత్ పొలిటికల్ ఎంట్రీపై ఇటీవల ఏపీ రాజకీయాల్లో చర్చ జరుగుతోంది. చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలోనే ఆయన రాజకీయాల్లోకి వస్తారనే ప్రచారం జోరుగా సాగుతోంది. ఈ నేపథ్యంలోనే నారా రోహిత్ స్పందించారు. తాను పొలిటికల్ ఫ్యామిలీ నుంచి వచ్చానని ఆయన గుర్తుచేశారు. సరైన సమయంలోనే రాజకీయాల్లోకి వస్తానని స్పష్టం చేశారు.

నారా రోహిత్ నటించిన సుందరకాండ సినిమా ఈ నెల 27వ తేదీన విడుదల కానుంది. ఈ సినిమా ప్రమోషన్‌లో భాగంగా సుందరకాండ టీమ్ ఆదివారం తిరుపతిలో పర్యటించింది. ఈ సందర్భంగా పొలిటికల్ ఎంట్రీపై మీడియా అడిగిన ప్రశ్నకు నారా రోహిత్ సమాధానమిచ్చారు. సరైన సమయంలో తన పొలిటికల్ ఎంట్రీ ఉంటుందని బదులిచ్చారు. కూటమి ప్రభుత్వం సుపరిపాలన అందిస్తోందని తెలిపారు. ఇచ్చిన హామీలన్నీ అమలు చేస్తున్నారని పేర్కొన్నారు. ఇంకా ఏపీలో ఉద్యోగ అవకాశాలు రావాల్సి ఉందని చెప్పారు. నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడానికి సీఎం చంద్రబాబు ప్రయత్నిస్తున్నారని తెలిపారు.జూనియర్ ఎన్టీఆర్‌పై అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుబాటి ప్రసాద్ చేసిన వ్యాఖ్యలపైనా నారా రోహిత్‌ను మీడియా ప్రశ్నించగా.. దాన్ని దాటవేశారు. ఎన్టీఆర్ ఆడియో లీక్ వ్యవహారం గురించి నాకు తెలియదంటూ చెప్పుకొచ్చారు. ఇక సుందరకాండ సినిమా గురించి నారా రోహిత్ చెబుతూ.. ఈ సినిమాలో లవర్ బాయ్‌గా నటించానని తెలిపారు. ఈ సినిమాతో హీరోయిన్ శ్రీదేవి రీఎంట్రీ ఇస్తుందని.. ఆమె నటన అందరికీ నచ్చుతుందని ధీమా వ్యక్తం చేశారు.

## చంద్రబాబు, లోకేశ్ చిత్రపటాలకు క్షీరాభిషేకం



విశాఖపట్నం, 24 ఆగస్టు (క్రాంతి న్యూస్ ): సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్ చిత్ర పటాలకు విశాఖలో డీఎస్సీ అభ్యర్థులు, నిరుద్యోగులు క్షీరాభిషేకం చేశారు. డీఎస్సీ మెరిట్ జాబితా విడుదల చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. నిరుద్యోగ జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు హేమంత్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు.

## చంద్రబాబులో భయం మొదలైంది

-అంబటి రాంబాబు




ఏపీ, 24 ఆగస్టు (క్రాంతి న్యూస్ ):ఏపీలో ఇప్పటికిప్పుడు ఎన్నికలొస్తే చంద్రబాబు నాయుడు చిత్తుచిత్తుగా ఓడిపోవడం ఖాయమని మాజీ మంత్రి, వైసీపీ నేత అంబటి రాంబాబు తెలిపారు. కేవలం 15 నెలల కాలంలోనే జగన్ మళ్లీ ముఖ్యమంత్రి అవుతారనే సంకేతాలు వచ్చాయని పేర్కొన్నారు. జగన్ అధికారంలోకి వస్తాడని ప్రజలకు అర్థమైందని.. అందుకే చంద్రబాబు భయపడుతున్నారని తెలిపారు. చంద్రబాబు పెద్దాపురం స్పీచ్‌లో ఇదే కనిపించిందని వ్యాఖ్యానించారు. ఇప్పటికిప్పుడు ఎన్నికలు వస్తే చంద్రబాబు చిత్తుచిత్తుగా ఓడిపోతారని తెలిపారు.చంద్రబాబులో భయం మొదలైందని.. భూత వైద్యుడిని సంప్రదిస్తే ధైర్యం వస్తుందని అంబటి రాంబాబు ఎద్దేవా చేశారు. రాజమండ్రిలో అంబటి మీడియాతో మాట్లాడుతూ.. ఈసారి ఎన్నికలు జరిగితే కూటమి ఓడిపోతుందని చంద్రబాబుకు అర్థమైందని అన్నారు. సింగపూర్‌లోని ఇన్వెస్టర్లకు కూడా ఇది అర్థమైందని చెప్పారు. ఆ భయంతోనే చంద్రబాబు ఆరోపణలు చేస్తున్నారని తెలిపారు. చంద్రబాబు చెప్పేవన్నీ అబద్ధాలే అని ఆయన స్పష్టం చేశారు. పోలవరం ప్రాజెక్టు ఈ దుస్థితికి పడిపోయిందంటే దానికి కారణం చంద్రబాబే అని ఆరోపించాఉ. చంద్రబాబు దుర్మార్గం కారణంగానే పోలవరం ప్రాజెక్టు ఆలస్యమైందని చెప్పారు. కమీషన్ల కోసం కక్కుర్తి పడి చంద్రబాబు ఈ ప్రాజెక్టు చేపట్టారని.. కాపర్ డ్యామ్ నిర్మాణం పూర్తి చేయకుండా డయాఫ్రమ్ వాల్ నిర్మాణం చేపట్టారని వివరించారు. అందువల్లే డయాఫ్రమ్ వాల్ దెబ్బతిన్నదని స్పష్టం చేశారు. కానీ ఈ నెపాన్ని జగన్‌పై నెట్టడానికి చంద్రబాబు తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. కట్టుకథలు చెప్పి ప్రజలను మోసం చేయడానికి చంద్రబాబు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు.

ఇప్పటికైనా చంద్రబాబు తన తీరు మార్చుకుని సక్రమ పరిపాలన చేయాలని అంబటి రాంబాబు హితవు పలికారు. సూపర్ సిక్స్ సూపర్ సక్సెస్ అయ్యిందని పెద్దాపురం సభలో చంద్రబాబు అన్నారని గుర్తుచేశారు. సూపర్ సిక్స్ ఏ విధంగా సక్సెస్ అయ్యిందో చంద్రబాబు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఉచిత బస్సులో తిరుపతి, శ్రీశైలం, అన్నవరం వెళ్లవచ్చని చంద్రబాబు చెప్పారని.. డైరెక్ట్‌గా ఎలా వెళ్లవచ్చో సమాధానం చెప్పాలని అన్నారు. చంద్రబాబు చెప్పేవన్నీ అబద్ధాలే అని నిర్ధారణ అయ్యిందని అన్నారు. 14 నెలలకే ముఖ్యమంత్రిగా చంద్రబాబు ఆత్మవిశ్వాసం కోల్పోయారని అన్నారు.

# జీవీఎంసీలో ఇక 10 జోన్లు



ఏపీ , 24 ఆగస్టు (క్రాంతి న్యూస్ ):జీవీఎంసీ పరిధిలో జోన్‌లను పునర్వ్యస్థీకరించాలని అధికారులు నిర్ణయించారు. పరిపాలనా సౌలభ్యం కోసం ఇప్పుడున్న ఎనిమిది జోన్‌లను పది జోన్‌లుగా విభజించారు. నాలుగునెల కిందట అ?ధికారులు సిద్ధం చేసిన ప్రతిపాదనలకు జీవీఎంసీ కౌన్సిల్ ఆమోదం తెలిపింది. రాష్ట్ర ప్రభుత్వం నుంచి అనుమతిరాగానే కొత్త జోన్‌లు అందబాటులోకి రానున్నాయి.

జీవీఎంసీ పరిధిలో ప్రస్తుతం ఎనిమిది జోన్‌లు ఉన్నాయి. విశాఖ మునిసిపల్ కార్పొరేషన్‌గా ఉన్నపుడు ఆరు జోన్‌లు ఉండగా, భీమిలి, అనకాపల్లి మునిసిపాలిటీల విలీనం తర్వాత గ్రేటర్ విశాఖపట్నం మునిసిపల్ కార్పొరేషన్ (జీవీఎంసీ)గా మారడంతో వీటి సంఖ్య ఎనిమిదికి పెరిగింది. కాగా ప్రస్తుతం రెండు, మూడు నియోజకవర్గాల్లో ఒక జోన్ పరిధి విస్తరించి ఉంది. తూర్పు నియోజకవర్గంలో ఉన్న తొమ్మిది, పది, 11, 12, 13 వార్డులు జోన్-2 (మధురవాడ)జోన్‌లో ఉన్నాయి. భీమిలి నియోజకవర్గం పరిధిలో ఉన్న ఐదు, ఆరు, ఏడు, ఎనిమిది, 98 వార్డులు జోన్-2లో ఉన్నాయి. ఉత్తర నియోజకవర్గం పరిధిలో ఉన్న 14, 24, 25, 26 వార్డులు జోన్-3 (ఆశీల్‌మెట్ట)లో ఉన్నాయి. ఇలా ఒక వార్డు నియోజకవర్గం పరి?ధి ఒకటైతే, జోన్ పరిధి మరొకటిగా ఉంది. దీనివల్ల ఆయా వార్డులకు సంబంధించి అభివృద్ధి కార్యక్రమాలు, ఇతర సమస్యలపై సమావేశం ఏర్పాటు చేయాలనుకుంటే రెండు, మూడు నియోజకవర్గాల ఎమ్మెల్యేలతోపాటు రెండు, మూడు జోన్‌ల అధికారులను పిలవాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది. దీనివల్ల ఏఒక్కరైనా ఏదైనా కారణంలో ఆ సమావేశానికి హాజరుకాలేకపోతే కొన్ని సమస్యలు పరిష్కారానికి నోచుకోవడం లేదు.

నియోజకవర్గ పరిధిలోకి...

దీనిని దృష్టిలో ఉంచుకుని ప్రతి నియోజకవర్గం పరిధిలోని వార్డులు ఆ జోన్‌లోనే ఉండేలా చర్యలు తీసుకోవాలని ప్రజాప్రతినిధులు, అధికారులు ఎప్పటినుంచో డిమాండ్ చేస్తున్నారు. ఇకపై జోన్‌లకు ఒకటి, రెండు అని నంబర్లు కేటాయించకుండా నియోజకవర్గాల పేరుతో జోన్‌లు ఏర్పాటుచేస్తే ప్రజలకు కూడా స్పష్టత ఉంటుందని సూచించారు. దీంతో జీవీఎంసీ టౌన్‌ప్లానింగ్, అదనపు, జోనల్ కమిషనర్లు నాలుగు నెలల కిందట సమావేశమై వార్డు, జోన్‌ల సరిహద్దులకు సంబంధించిన మ్యాప్‌లను పరిశీలించారు. నియోజకవర్గాల వారీగా జోన్‌లు ఏర్పాటు చేస్తే ఏవార్డులు ఎందులో చేరుతాయనే దానిపై ఒక డ్రాఫ్ట్ తయారుచేశారు. భీమిలి, పెందుర్తి నియోజకవర్గాల విస్తీర్ణం ఎక్కువగా కావడంతో ఒక వార్డు ప్రజలు జోన్ కార్యాలయానికి రావాలంటే చివరన వుండే వార్డుల నుంచి ఇబ్బంది ఎదురవుతుందని, ఈ నేపథ్యంలో ఆ రెండు నియోజకవర్గాలకు రెండేసి జోన్‌లుగా విభజించాలని నిర్ణయించారు. దీంతో జీవీఎంసీ పరిధిలోని తూర్పు, దక్షిణ, ఉత్తర, పశ్చిమ, గాజువాక, అనకాపల్లి నియోజకవర్గాలకు ఒక్కోజోన్, భీమిలి, పెందుర్తికి రెండేసి జోన్‌లు ఏర్పాటుకానున్నాయి. దీనికి కౌన్సిల్ ఆమోదం తెలపడంతో రాష్ట్ర ప్రభుత్వానికి పంపించి అక్కడి నుంచి అనుమతి రాగానే కొత్తజోన్‌ల వ్యవస్థను అమల్లోకి తేనున్నారు.

కొత్తగా ఏర్పాటయ్యే జోన్లలోకి వచ్చేవార్డులు

భీమిలి జోన్-1: ఒకటి, రెండు, మూడు, నాలుగు

భీమిలి జోన్-2: ఐదు, ఆరు, ఏడు, ఎనిమిది, 98

తూర్పుజోన్: 9,10,11,12,13,14,15,16,17,18,19,20. 21,22,23,28

ఉత్తర జోన్: 14,24,25,26,42,43,44,45,46,47,48,49,50,51,53,34,55

దక్షిణ జోన్: 27,29,30,31,32,33,34,35,36,37,38,39,41

పశ్చిమజోన్: 40,52,56,57,58,59,60,61,62,63,89,90,91,92

పెందుర్తిజోన్-1: 88,93,94,95,96,97

గాజువాక జోన్: 64,65,66,67,68,69,70,71,72,73,74,75,76,86,87

పెందుర్తిజోన్-2: 77,78,79,85

అనకాపల్లిజోన్: 80,81,82,83,84

# విదేశీ పత్తి దిగుమతులపై కేంద్ర ప్రభుత్వం సుంకాలు విధించాలి

## ఎంసిపిఐ తెలంగాణ రాష్ట్ర కమిటీ డిమాండ్

## ఎంసిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మోర్తాల చందర్ రావు

వరంగల్, 24 ఆగష్టు (క్రాంతి న్యూస్): వరంగల్ నగరం వెంకట్రామ జంక్షన్ లోని ఎంసిపిఐ కార్యాలయంలో రాష్ట్రనాయకులు సింగతి సాంబయ్య అధ్యక్షతన ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న చందర్ రావు మాట్లాడుతూ ఆగస్టు 15 న ఎర్రకోటపై జెండా అవిష్కరించిన అనంతరం కార్యక్రమంలో ప్రధాని మోడీ ప్రసంగిస్తూ రైతుల రక్షణ కోసం అడ్డుగోడగా నిలుస్తానని హామీ ఇచ్చారు.72 గంటలు గడవక ముందే విదేశీ పత్తి దిగుమతులపై భారత ప్రభుత్వం విధించిన11% పన్ను ఈనెల 20వ తేదీ నుండి సెప్టెంబర్ 30వ తేదీ వరకు ఎత్తివేస్తున్నట్లు భారత ఆర్థిక శాఖ ప్రకటించి అమెరికా అధ్యక్షుడు ట్రంప్ నీ సంతృప్తి పరిచారు.భారత ప్రధాని భారత రైతాంగానికి ఇచ్చిన హామీ కున్న విలువెంతో చెప్పకనే చెప్పినట్లు అర్థం అయింది.భారత ప్రభుత్వం తీసుకున్న ఈనిర్ణయం వల్ల 40 రోజులలో దేశంలోని "బడా"వ్యాపారులు కావలసినంత పత్తిని దిగుమతి చేసుకుంటారు.. ఆతర్వాత మన మార్కెట్లలో కి వచ్చే మన రైతుల పత్తి పంటను కొనే పెద్ద వ్యాపారుల సంఖ్య తగ్గిపోయి చిన్న వ్యాపారులు నాణ్యత పేరుతో పత్తి ధరలు పూర్తిగా తగ్గించి కొనుగోలు చేయడం వలన మన రైతులు నష్టాల బాటలో కొట్టుమిట్టాడే పరిస్థితి నెలకొంటుంది.ముఖ్యంగా తెలంగాణ,మహారాష్ట్ర, గుజరాత్,పంజాబ్,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలోని రైతులు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందని చందర్ రావు ఆవేదన వ్యక్తం చేశారు.ప్రపంచ వాణిజ్య పరిశోధన సంస్థ అభిప్రాయం ప్రకారం 2023-2024. సంవత్సరములు అమెరికా నుండి మనదేశానికి పత్తి దిగుమతి 107% పెరిగి 120 కోట్ల డాలర్ల మన ఇండియన్ కరెన్సీ ప్రకారం పదివేల కోట్లు విలువ చేసే పత్తిని దిగుమతి చేసుకున్నారు.మన ప్రభుత్వం పత్తిపై 11% సుంకాన్ని ఎత్తేయడంతో ఆస్ట్రేలియా రెండువందల యాభైఎనిమిది మిలియన్ డాలర్లు అమెరికా 234 మిలియన్




డాలర్లు బ్రెజిల్ 181 మిలియన్ డాలర్లు ఈజిప్ట్116 .3 మిలియన్ డాలర్ల విలువ కలిగిన పత్తిని ఇండియాలో దిగుమతి చేసే అవకాశం ఉన్నట్టు ప్రపంచ వాణిజ్య పరిశోధన సంస్థ అభిప్రాయపడ్డట్లు సుమారు పదివేల కోట్ల విలువ చేసే విదేశీ పత్తి గనుక మన దేశీయ మార్కెట్ ను ముంచెత్తితే మన పత్తి రైతుల పరిస్థితి ఆగమ్య గోచరంగా మారుతుంది, అనడంలో ఎలాంటి సందేహం లేదు అందుకే భారత ప్రభుత్వం విదేశీ పత్తి దిగుమతులపై ఎత్తేసిన 11% సుంకాన్ని యధావిధిగా విధించాలని ఎంసిపిఐ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని అన్నారు.కేంద్ర ప్రభుత్వం గనుక సుంకాలు యధావిధిగా విధించకుంటే దేశవ్యాప్త ఉద్యమాలను చేపడతామని హెచ్చరించారు, విలేకరుల సమావేశంలో ఎంసిపిఐ రాష్ట్ర నాయకులు పానుగంటి నరసయ్యమాదం తిరుపతి గుగులోతు రాజేష్ నాయక్ బల్బుకూరి నరసయ్య భాషిపాక రమేష్ బిట్ల సమ్మయ్య జన్ను ప్రభాకర్ సదయ్య తదితరులు పాల్గొన్నారు.

# శేరిలింగంపల్లి నియోజకవర్గం టిఆర్ఎస్ విస్తృత స్థాయి సమావేశంలో పాల్గొన్న కేటీఆర్



మియాపూర్, 24 ఆగష్టు (క్రాంతి న్యూస్): ఆదివారం మియాపూర్ నరేన్ గార్డెన్ లోని శేర్లింగంపల్లి నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశం మాజీ మంత్రీ బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మేడ్చల్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ శంబిపూర్ రాజు ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది... ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత కెసిఆర్ ప్రభుత్వంలో తెలంగాణ రాష్ట్రాన్నే కాకుండా హైదరాబాద్ మహానగరాన్ని ఎంతో అద్భుతంగా తీర్చిదిద్దుకున్నామని శేర్లింగంపల్లిలోనే తొమ్మిది వేల కోట్ల రూపాయలతో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని గుర్తు చేశారు.. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక హైడ్రా పేరుతో నిరుపేదలను రోడ్డు మీద పడేయడం తప్పా ...చేసింది ఏమీ లేదని.. ఆనాటి కేసిఆర్ ప్రభుత్వం మానవీయకోణంలో ఉంటే ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం కక్షపూరిత కోణంలో కొనసాగుతుందని... ఇచ్చిన హామీలు ఒక్కటి కూడా అమలు చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికే ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత తెచ్చుకుందని.. ఇప్పటికీ ప్రజలు కేసీఆర్ పాలనే కోరుకుంటున్నారని.. లేనిపోని హామీలు ఇచ్చి ప్రజల్ని మోసం చేసి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని ఎద్దేవా చేశారు.. రాబోయే రోజుల్లో తిరిగి బీఆర్ఎస్ పార్టీ అఖండ విజయంతో మళ్ళీ అధికారంలోకి రాబోతుందని వివరించారు.. ఈ కార్యక్రమంలో శేర్లింగంపల్లి నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ కార్పొరేటర్లు ,నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# పుట్టినరోజు సందర్భంగా జగద్గిరిగుట్ట శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానం లో ప్రత్యేక పూజలు దేవస్థానం ఫౌండర్ చైర్మన్ రేగురి ప్రవీణ్ కుమార్ గుప్తా



కుత్బుల్లాపూర్, 24 ఆగష్టు (క్రాంతి న్యూస్): జగద్గిరిగుట్ట 126 డివిజన్ పరిధిలో నీ జగద్గిరిగుట్ట శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానం ఫౌండర్ చైర్మన్ రేగురి ప్రవీణ్ కుమార్ గుప్త, జన్మదినంగా పురస్కరించుకొని దేవస్థానంలో ప్రశాంత్ పంతులు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కార్పొరేటర్ కొలుకుల జగన్, కమిటీ సభ్యులు మేడ్చల్ జిల్లా ఆవోప అధ్యక్ష కార్యదర్శులు ఐవిఎఫ్ అధ్యక్ష కార్యదర్శులు కుత్బుల్లాపూర్ మేర ఆర్యవైశ్య మహాసభ అధ్యక్ష కార్యదర్శులు మేడ్చల్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు జగద్గిరిగుట్ట అధ్యక్ష కార్యదర్శులు చెరుకు కుమారస్వామి దేవాలయం కూకట్పల్లి హౌసింగ్ బోర్డు దేవస్థానం చైర్మన్ కుమారస్వామి, ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని దేవుడు ఆయురారోగ్యాలు మంచిగా ఇవ్వాలని శ్రీ కన్యకా పరమేశ్వరి టెంపుల్ లో ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది అలాగే చాలామంది వచ్చి శుభాకాంక్షలు చెప్పి పారాయణం మహిళలు వాసవి సేవా సమితి సభ్యులు ప్రతి ఒక్కరు కూడా వచ్చి అత్యధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు

# ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలి

## మండల ఉద్యమకారుల అధ్యక్షులు లాలు నాయక్



నరసింహుల పేట, 24 ఆగష్టు (క్రాంతి న్యూస్): మండల కేంద్రంలో ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని రాహుల్ గాంధీ లేఖలను పంపే కార్యక్రమాన్ని నర్సింహులపేట మండల అధ్యక్షుడు బాణోత్ లాలూ అధ్యక్షుతన జరిగింది. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆయన ప్రభుత్వాన్ని కోరారు లేనియెడల ఉద్యమకారులు పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. అనంతరం ఉపాధ్యక్షుడు సమ్మెట సమ్మయ్య మాట్లాడుతూ గత అసెంబ్లీ ఎన్నికలలో రాహుల్ గాంధీ స్వయంగా ఉద్యమకాలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు, రాష్ట్ర ఉద్యమకారుల అధ్యక్షులు చీమ శ్రీనివాసరావు , ఉమ్మడి జిల్లా ఉద్యమకారుల అధ్యక్షులు రజినీకాంత్ పిలుపు మేరకు గత 20 నెలల నుండి రాష్ట్ర ప్రభుత్వం ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో జాప్యం చేయడం తగదని అన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ముఖ్యమంత్రి అపాయింట్మెంట్ ఇచ్చి ఉద్యమకాలకు ఇచ్చిన హామీల పైన స్పష్టమైన ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఖాజామియా, చిర్ర ఉపేందర్ ,అంబరీష,ఉర్సు సోమయ్య, కొమిరె ఉపేందర్ , దూరు శ్రీపాల్ ,కల్లెడ అభినేయ్, సమ్మెట అశోక్,బేతమల్ల ,శంకర్ కె.వెంకటయ్య , సత్తిష్, నర్సయ్య, సాయి కృష్ణ, రమేష్, భారతి, లెనిన్ , ఉద్యమకారులు పాల్గొన్నారు.

# ప్రశ్నార్థకంగా గ్రామపంచాయతీ మల్టీపర్పస్ సిబ్బందుల జీవితాలు

▸▸ పనులు ఫుల్ హామీలు నిల్ ▸▸ ప్రభుత్వం ఆదుకోవాలి





నర్సింహుల పేట, 24 ఆగష్టు (క్రాంతి న్యూస్): మండలంలోని వివిధ గ్రామ పంచాయతీలలో మల్టీపర్పస్ సిబ్బందులుగా విధులు నిర్వహిస్తున్న కార్మికుల జీవితాలు ప్రశ్నార్థకంగా మారాయి. ఇటీవల కాలంలో గోపతాండ గ్రామపంచాయతీపరిధిలో మల్టీపర్పస్ సిబ్బందిగా విధులు నిర్వహిస్తున్న బాలకిషన్ అనే వ్యక్తి విధి నిర్వహణలో భాగంగా గ్రామ వీధి దీపాలు మరమ్మత్తులు చేస్తుండగా ప్రమాదకరంగా 12కేవీ లైన్ తగిలి విద్యుత్ షాక్ తో తీవ్రగాయాలతో చికిత్స నిమిత్తం రెండు చేతుల కోల్పోవడంతో బాధిత కుటుంబం తీవ్ర ఆందోళనల చెందుతుంది. కానీ ఇప్పటిదాకా సంబంధిత అధికారుల నుండి ఎటువంటి హామీ సహాయం అందకపోవడంతో బాధిత కుటుంబ సభ్యులు ఆదుకోవాలని తీవ్ర ఆరోపణలు చేస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి కుటుంబ సభ్యులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని అనుకోరారు

# కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డికి నివాళులు అర్పించిన జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్.



ఖమ్మం, 24 ఆగష్టు (క్రాంతి న్యూస్): సి.పి.ఐ మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి సురవరం సుధాకర్ రెడ్డి పార్థివదేహానికి ల, జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు దుర్గాప్రసాద్, తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు భట్టి విక్రమార్క మల్లు తో కలిసి, నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కామ్రేడ్ సుధాకర్ రెడ్డి నిబద్ధత క్రమశిక్షణ పట్టుదల గల నాయకుడని విద్యార్థి దశ నుండే ప్రజా సంక్షేమం కోసం పరితపించిన యోధుడని అన్నారు. తుది శ్వాస వరకు విలువలకు కట్టుబడి జీవించిన మహానీయుడని, వారి పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని, శోకతప్త హృదయంతో భగవంతుని ప్రార్థిస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో వీరితో పాటు వైరా నియోజకవర్గ శాసనసభ సభ్యులు మాలోత్ రాందాస్ నాయక్, టి.పి.సి.సి ప్రధాన కార్యదర్శి నూతి సత్యనారాయణ , పి.సి.సి సభ్యులు వడ్డే నారాయణరావు, పుచ్చకాయల వీరభద్రం తదితర నాయకులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ గెలుపు కృషి చేయాలి

## - స్థానిక సంస్థల ఎన్నికల పార్టీ సన్నాహక సమావేశం



ఇనుగుర్తి, 24 ఆగష్టు (క్రాంతి న్యూస్): వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా బిఆర్ఎస్ పార్టీ సన్నాహక సమావేశాన్ని ఇనుగుర్తి గ్రామ పార్టీ అధ్యక్షులు బేతమల్ల చంద్రయ్య ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా బేతమల్ల చంద్రయ్య మాట్లాడుతూ త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థుల గెలుపుకు సమిష్టిగా కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ దార్ల రామ్మూర్తి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బొబ్బిలి మహేందర్ రెడ్డి, మాజీ ఎంపిటిసి పింగిలి శ్రీనివాస్, గండు నాగన్న, బొబ్బిలి మల్లారెడ్డి, గుండ్రపల్లి దేవేందర్, పప్పుల వెంకన్న, గుజ్జునూరి వెంకన్న,గాడుదుల రాజాలు, కందునూరి వెంకన్న,వేముల శ్రీనివాస్, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం డేర్ కళాశాలలో ఎం.బీ.ఏ ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం




ఖమ్మం, 24 ఆగష్టు (క్రాంతి న్యూస్): దరిపల్లి అనంత రాములు ఎం.బీ.ఏ కళాశాలలో ఎం.బీ.ఏ కోర్సులో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు, ప్రిన్సిపాల్ డాక్టర్ డి.కిరణ్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఐ.సెట్-2025 ప్రవేశ పరీక్షలో ఉత్తీర్ణులైన అభ్యర్థులు ఈ నెల 25న ప్రారంభమయ్యే వెబ్ ఆప్షన్స్‌లో కళాశాల కోడ్ డేర్ ను మొదటి ప్రాధాన్యతగా ఎంపిక చేసుకోవాలని సూచించారు. మరిన్ని వివరాల కోసం 96420 96424, 88866 67138 నెంబర్లను సంప్రదించాలని ఆయన తెలిపారు.

## టెన్షన్ తగ్గించి క్షణాల్లో మీ మూడ్ మార్చే ఫుడ్స్ తింటే మీ మూడ్ మొత్తం సెట్



హెల్త్ న్యూస్ ,24 ఆగస్టు (క్రాంతి న్యూస్): ఈ రోజుల్లో బిజీ లైఫ్, వర్క్ స్టైల్, తినే ఆహారం వల్ల చాలా మంది అనేక సమస్యలతో బాధపడుతున్నారు. అయితే 100కి 90 శాతం మంది ఒత్తిడితో బాధపడుతున్నారు. ఇందుకు వర్క్ లైఫ్ స్టైల్ కూడా కారణం. వర్క్ లైఫ్, పర్సనల్ లైఫ్ మధ్య చాలా మంది నలిగిపోతున్నారు. దీంతో ఒత్తిడిని ఎక్కువగా ఎదుర్కొంటున్నారు. ఒత్తిడి వల్ల ఆరోగ్యం కూడా దెబ్బతింటుంది. అయితే, ఒత్తిడిని తగ్గించి మీ మానసిక స్థితిని మెరుగుపర్చే కొన్ని ఫుడ్స్ ఉన్నాయి. వీటిలో సెరోటోనిన్, డోపమైన్, ఎండార్ఫిన్లు ఉన్నాయి. ఇవి ఒత్తిడి తగ్గించి మిమ్మల్ని సంతోషంగా ఉంచుతాయి. ఆ ఫుడ్స్ లిస్ట్ ఏంటో ఇప్పుడు తెలుసుకుందాం.

### డార్క్ చాక్లెట్

డార్క్ చాక్లెట్ రుచిగా ఉండటమే కాకుండా, మానసిక స్థితిని మెరుగుపర్చడంలో సాయపడుతుంది. ఇందులో అధిక మొత్తంలో కోకో ఉంటుంది. ఇది ఎండార్ఫిన్లు, సెరోటోనిన్ స్థాయిని పెంచుతుంది. డార్క్ చాక్లెట్‌లో ఉండే మెగ్నీషియం ఒత్తిడిని తగ్గించడంలో సాయపడుతుంది. అయితే, దీనిని పరిమిత పరిమాణంలో తీసుకోవాలి. పరిమిత పరిమాణంలో తింటే ఆరోగ్యానికి మంచిది. అధిక చక్కెర ఆరోగ్యానికి హానికరం. అందుకే తక్కువ పరిమాణంలో తినాలని నిపుణులు సూచిస్తున్నారు.

### అరటిపండు

అరటిపండును పోషకాల పవర్ హౌస్ అని చెప్పుకోవచ్చు. రోజూ తినడం వల్ల శరీరానికి తగినంత ఎనర్జీ వస్తుంది. నీరసంగా ఉన్నవారు తక్షణ శక్తి కోసం అరటి పండు తినవచ్చు. ఇక, అరటిపండులో మెగ్నీషియం, విటమిన్ బి6, ఫాస్పరస్ వంటి విటమిన్లు, ఖనిజాలు ఉన్నాయి. అంతేకాకుండా ఇందులో సహజ చక్కెర ఉంటుంది. విటమిన్ బి6 మానసిక స్థితిని బాగా ఉంచే సెరోటోనిన్ హార్మోన్ ఉత్పత్తికి సాయపడుతుంది. దీనితో పాటు, అరటిపండులో ట్రిప్టోఫాన్ అమైనో ఆమ్లం ఉంటుంది. ఇది సంతోషకరమైన హార్మోన్లను ప్రోత్సహిస్తుంది. అందుకే ఒత్తిడితో బాధపడేవారు రోజుకోక అరటిపండు తినడం వారికి మేలు చేస్తుంది.

### గింజలు, విత్తనాలు

బాదం, వాల్‌నట్స్, జీడిపప్పు, గుమ్మడికాయ గింజలు వంటి విత్తనాలు, గింజలు కూడా ఒత్తిడిని తగ్గించడంలో సాయపడతాయి. వీటిలో ఒమేగా-3 కొవ్వు ఆమ్లాలు, మెగ్నీషియం , జింక్ పుష్కలంగా ఉంటాయి. ఈ పోషకాలన్నీ మెదడును ఆరోగ్యంగా ఉంచడంలో హెల్ప్ చేస్తాయి. అంతేకాకుండా ఒత్తిడిని తగ్గించడంలో సాయపడతాయి. వాల్‌నట్స్‌లో ఉండే ఒమేగా-3 కొవ్వు ఆమ్లాలు నిరాశను తగ్గించడంలో కూడా సాయపడతాయని నిపుణులు అంటున్నారు. అందుకే మీ డైట్‌లో వీటిని చేర్చుకోండి.

### పసుపు పాలు

పసుపులో కర్కుమిన్ అనే క్రియాశీల సమ్మేళనం ఉంటుంది. ఇది శక్తివంతమైన యాంటీ ఇన్ఫ్లమేటరీ, యాంటీ ఆక్సిడెంట్. అందుకే పసుపు పాలు తాగడం శారీరక, మానసిక ఆరోగ్యానికి మంచిది. పసుపు పాలు తాగడం వల్ల డోపమైన్, సెరోటినిన్ స్థాయిలు పెరుగుతాయి. ఇది మీ మానసిక స్థితిని మెరుగుపరుస్తుంది. రాత్రి పూట నిద్రపోయే గంట ముందు పసుపు పాలు తాగడం వల్ల నిద్ర కూడా మెరుగుపడుతుంది. తగినంత నిద్ర ఒత్తిడిని తగ్గిస్తుంది.

### పాలకూర, ఆకుకూరలు

ఆకుకూరల్లో ఫోలేట్ అంటే విటమిన్ బి9 పుష్కలంగా ఉంటుంది. ఇది మెదడుకు మేలు చేస్తుంది. ఫోలేట్ లోపం నిరాశ, ఆందోళన, చిరాకుకు కారణమవుతుంది. పాలకూర, మెంతికూర, బ్రకోలి వంటివి తినడం వల్ల మానసిక స్థితిలో మార్పులు తగ్గుతాయి. ఒత్తిడి తగ్గడమే కాకుండా మీ మానసిక ఆరోగ్యం మెరుగుపడుతుందని నిపుణులు అంటున్నారు.

### పెరుగు, ప్రోబయోటిక్ ఆహారాలు

పెరుగులో ప్రోబయోటిక్స్ ఉంటాయి. ఇవి పేగులకు ప్రయోజనకరమైన బ్యాక్టీరియా. అనేక అధ్యయనాలు కూడా పేగు, మెదడు మధ్య ప్రత్యక్ష సంబంధం ఉందని చూపిస్తున్నాయి. ఆరోగ్యకరమైన పేగు మానసిక స్థితిని బాగా ఉంచుతుంది. అంతేకాకుండా ఒత్తిడిని తగ్గిస్తుంది. పెరుగుతో పాటు, ఇడ్లీ, దోస, కిమ్చి వంటి ప్రోబయోటిక్ ఆహారాలు మూడ్ బూస్టర్లుగా పనిచేస్తాయి. అందుకే ఈ ఆహారాల్ని డైట్‌లో భాగం చేసుకోండి.

## రాగులను అసలు రోజుకు ఎంత మోతాదులో తినాలి..?



హెల్త్ న్యూస్ ,24 ఆగస్టు (క్రాంతి న్యూస్): ప్రస్తుత చిరుధాన్యాల వాడకం పెరిగింది. చాలా మంది వీటిని తినేందుకు ఎక్కువ ఆసక్తిని చూపిస్తున్నారు. చిరు ధాన్యాల విషయానికి వస్తే వాటిల్లో రాగులు కూడా ఒకటి. రాగులతో రాగి ముద్ద, రాగి జావ, రొట్టె వంటివి చేసుకుని తింటుంటారు. రాగులను రోజువారి ఆహారంలో భాగం చేసుకోవడం వల్ల అనేక లాభాలు కలుగుతాయి. రాగుల్లో క్యాల్షియం అధికంగా ఉంటుంది. ఇది ఎముకలను దృఢంగా మార్చి ఆరోగ్యంగా ఉంచుతుంది. వృద్ధాప్యంలో ఆస్టియో పోరోసిస్ వంటి ఎముకల సంబంధిత సమస్యలు రాకుండా చూస్తుంది. చిన్నారులు, వృద్ధులు రాగులను తింటే ఎంతో మేలు జరుగుతుంది. ఎముకలు బలహీనంగా మారకుండా ఉంటాయి. పాలిచ్చే తల్లులు కూడా రాగును తింటే శిశువుకు ఎంతో మేలు జరుగుతుంది. శిశువు ఆరోగ్యం మెరుగు పడుతుంది. ఎముకలు బలంగా మారుతాయి. చక్కగా ఎదుగుతారు.

### డయాబెటిస్ ఉన్నవారికి..

డయాబెటిస్ ఉన్నవారికి రాగులు ఎంతో మేలు చేస్తాయి. రాగుల గ్లైసీమిక్ ఇండెక్స్ విలువ చాలా తక్కువగా ఉంటుంది. అందువల్ల రాగులను తింటే రక్తంలో చక్కెర స్థాయిలు నెమ్మదిగా పెరుగుతాయి. దీని వల్ల షుగర్ లెవల్స్ నియంత్రణలో ఉంటాయి. డయాబెటిస్ ఉన్నవారికి ఎంతో మేలు జరుగుతుంది. రాగుల్లో అధికంగా ఉండే ఫైబర్, పాలిఫినాల్స్ షుగర్ లెవల్స్‌ను తగ్గించేందుకు సహాయం చేస్తాయి. రాగుల్లో ఫైబర్ అధికంగా ఉన్న కారణంగా జీర్ణ వ్యవస్థ ఆరోగ్యంగా ఉంటుంది. మలబద్దకం తగ్గుతుంది. అధికంగా బరువు ఉన్నవారు బరువును తగ్గించుకునేందుకు గాను రాగులు సహాయం చేస్తాయి. వీటిల్లో ఫైబర్ అధికంగా ఉంటుంది కనుక వీటిని తింటే కడుపు నిండిన భావన కలుగుతుంది. దీంతో ఎక్కువ సేపు ఉన్నా ఆకలి వేయదు. దీని వల్ల ఆహారం తక్కువగా తింటారు. ఇది బరువు తగ్గేందుకు సహాయం చేస్తుంది.

### రక్తహీనతకు..

రాగుల్లో ఐరన్ అధికంగా ఉంటుంది. ఇది సహజసిద్ధంగా మనకు లభిస్తుంది. అందువల్ల రాగులను తింటుంటే రక్తం వృద్ధి చెందుతుంది. రక్తహీనత తగ్గుతుంది. ముఖ్యంగా మహిళలు, చిన్నారులలో వచ్చే రక్తహీనత సమస్యను తగ్గించవచ్చు. రాగుల్లో అనేక రకాల యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. అనేక ఫినోలిక్ సమ్మేళనాలు సైతం ఉంటాయి. ఇవి ఆక్సీకరణ ఒత్తిడి తగ్గేందుకు సహాయం చేస్తాయి. దీని వల్ల కణాలకు జరిగే నష్టం నివారించబడుతుంది. ఫ్రీ ర్యాడికల్స్ వల్ల శరీరానికి జరిగే నష్టం తగ్గుతుంది. ఫలితంగా గుండెపోటు, క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులు రాకుండా అడ్డుకోవచ్చు. అలాగే చర్మ కణాలు ఎల్లప్పుడూ ఆరోగ్యంగా ఉంటాయి. దీని వల్ల ముఖంపై ఉండే ముడతలు, మచ్చలు తగ్గిపోయి ముఖం కాంతివంతంగా మారుతుంది. యవ్వనంగా కనిపిస్తారు. వృద్ధాప్య ఛాయలు తగ్గుతాయి.

### ఎంత మోతాదులో తినాలి..?

రాగులు గుండె ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. వీటిని తింటే కొలెస్ట్రాల్ స్థాయిలు అదుపులో ఉంటాయి. రాగుల్లో లెకిథిన్, మిథియోనైన్ అనే సమ్మేళనాలు ఉంటాయి. ఇవి కొలెస్ట్రాల్ స్థాయిలను నియంత్రణలో ఉంచుతాయి. రాగుల్లో ఉండే మెగ్నీషియం రక్త సరఫరాను మెరుగు పరుస్తుంది. దీంతో బీపీ నియంత్రణలో ఉంటుంది. హైబీపీ ఉన్నవారికి ఉపశమనం లభిస్తుంది. దీని వల్ల గుండె ఆరోగ్యంగా ఉంటుంది. గుండె పోటు రాకుండా అడ్డుకోవచ్చు. అయితే రాగులను రోజూ ఎంత మోతాదులో తినాలి..? అని చాలా మందికి సందేహం ఉంటుంది. దీనికి ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్, నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ న్యూట్రిషన్‌కు చెందిన పరిశోధకులు ఏం చెబుతున్నారంటే.. రాగులను పిండి రూపంలో తీసుకుంటే రోజుకు 100 గ్రాముల వరకు తీసుకోవచ్చు. మరీ అధికంగా తింటే శరీరంలో ఆగ్జాలిక్ యాసిడ్ పెరిగే అవకాశం ఉంటుంది. ఇది కిడ్నీ స్టోన్లను కలగజేస్తుంది. కనుక రాగులను రోజూ మోతాదులోనే తినాలి.

## శక్తినిచ్చే ఖర్జూరం పాలు, మహిళలకు పవర్ బూస్టర్



హెల్త్ న్యూస్ ,24 ఆగస్టు (క్రాంతి న్యూస్): ఖర్జూరంలో ఎన్నో పోషకాలున్నాయి. ఇది చర్మాన్ని బలోపేతం చేసి కాంతివంతంగా మారుస్తుంది. కేశాలను దృఢంగా మార్చి నిగనిగలాడేట్లు చేస్తుంది. ఇది మెరుగైన రక్త ప్రసరణను ప్రోత్సహించి రక్తహీనతను నివారిస్తుంది. ఇంకా ఏమేమి ఉపయోగాలున్నాయో తెలుసుకుందాము.ఖర్జూరం పాలు తాగుతుంటే రోగనిరోధక శక్తి పెరుగుతుంది. అందుకే దీన్ని పవర్ బూస్టర్ అంటారు. ఖర్జూరం పాలకు చర్మాన్ని కాంతివంతం చేసే శక్తి వుంది.రక్తంలో హిమోగ్లోబిన్‌ను పెంచి ఆరోగ్యవంతం చేస్తుంది. రక్తపోటును నియంత్రించి అద్భుత శక్తినిస్తుంది.ఇది దంతాలు, ఎముకలకు మేలు చేస్తుంది. కంటిచూపును మెరుగుపరచడంలో సహాయపడుతుంది.

క్రాంతి KR TV

సోమవారం 25 ఆగస్టు 2025



# క్రీడలు



epaper.krtvnews.com

## క్రికెట్‌కు వీడ్కోలుకు పలికిన ఛెటేశ్వర్ పుజారా.!



స్పోర్ట్స్ న్యూస్ ,24 ఆగస్టు (క్రాంతి న్యూస్): భారత క్రికెట్‌కు 'నయా వాల్'గా పేరు గాంచిన సీనియర్ టెస్ట్ ప్లేయర్ ఛెటేశ్వర్ పుజారా అంతర్జాతీయ క్రికెట్ నుంచి రిటైర్మెంట్‌ను ప్రకటించాడు. ఈ విషయాన్ని ఆయన సోషల్ మీడియా వేదికగా వెల్లడించారు. 2023లో ఆస్ట్రేలియా పర్యటనలో జట్టు నుంచి చోటు కోల్పోయిన తర్వాత పుజారా గత కొన్నాళ్లుగా ఫామ్ లేక ఇబ్బంది పడుతున్న విషయం తెలిసిందే. దీంతో అతను తిరిగి జట్టులోకి రావడం కష్టంగా మారింది. దేశవాళీ క్రికెట్‌లో మంచి ప్రదర్శనలు చేసినప్పటికీ, సెలెక్టర్ల నుంచి పిలుపు రాలేదు. దీంతో ఇకపై తనకు జట్టులో చోటు దక్కడం కష్టమని భావించిన అతడు ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఇక పుజారా నిర్ణయాన్ని పలువురు క్రికెటర్‌లు స్వాగతిస్తున్నారు. కెరీర్ పరంగా చూసుకుంటే.. పుజారా 103 టెస్ట్ మ్యాచ్‌లు ఆడగా.. 43.60 సగటుతో మొత్తం 7,195 పరుగులు చేశారు. ఇందులో 19 సెంచరీలు మరియు 35 అర్ధ సెంచరీలు ఉన్నాయి. 2018-19లో ఆస్ట్రేలియా గడ్డపై జరిగిన బోర్డర్-గవాస్కర్ ట్రోఫీలో పుజారా అద్భుతమైన ప్రదర్శన కనబరిచి 'ప్లేయర్ ఆఫ్ ది సిరీస్' అవార్డు గెలుచుకున్నారు. ఆ సిరీస్‌లో మొత్తం 521 పరుగులు చేసి, భారతదేశం తొలిసారిగా ఆస్ట్రేలియాలో టెస్ట్ సిరీస్‌ను గెలుచుకోవడంలో కీలక పాత్ర పోషించారు. అయితే టెస్ట్‌లలో రాణించిన పుజారా వన్డేలలో రాణించలేకపోయాడు. తన క్రికెట్ కెరీర్‌లో కేవలం 5 వన్డేలు మాత్రమే ఆడారు. క్రీజులో ఎక్కువ సేపు నిలబడి ప్రత్యర్థి బౌలర్లకు చుక్కలు చూపించే పుజారాని చూసి రాహుల్ ద్రవిడ్ తర్వాత, పుజారాను 'నయా వాల్' అని పిలిచేవారు.

## టీమిండియాపై ఆస్ట్రేలియా ఘన విజయం



స్పోర్ట్స్ న్యూస్ ,24 ఆగస్టు (క్రాంతి న్యూస్): బ్రిస్బేన్ వేదికగా భారత ఏ మహిళల జట్టుతో జరిగిన ఏకైక అనధికారిక టెస్ట్ మ్యాచ్‌లో ఆస్ట్రేలియా ఏ మహిళల జట్టు 6 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. ఈ మ్యాచ్ తొలి ఇన్నింగ్స్‌ల్లో ఇరు జట్లు సమాంతరంగా నిలిచినా, రెండో ఇన్నింగ్స్‌లో ఆస్ట్రేలియా పైచేయి సాధించి, గెలుపు సొంతం చేసుకుంది.

భారత్ తొలి ఇన్నింగ్స్‌లో 299 పరుగులకు ఆలౌట్ కాగా.. ఆస్ట్రేలియా 305 పరుగులు చేసింది. 6 పరుగులు వెనుకపడి రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన భారత్ 286 పరుగులకు ఆలౌటై, ఆసీస్ ముందు 281 పరుగుల లక్ష్యాన్ని ఉంచింది. ఛేదనలో బ్యాటర్లంతా తలో చేయదంతో ఆసీస్ 85.3 ఓవర్లలో 4 వికెట్లు మాత్రమే కోల్పోయి విజయతీరాలకు చేరింది.

రేచల్ ట్రెనామన్ (64), మ్యాడీ డ్రేక్ (68), అనిక లియారాయ్డ్ (72) అర్ధ సెంచరీలతో సత్తా చాటగా.. కెప్టెన్ తహిల విల్సన్ (46) ఓ మోస్తరు స్కోర్ చేసింది. నికోల్ ఫాల్టుమ్ (16 నాటౌట్), ఎల్లా హేవర్డ్ (4) ఆసీస్‌కు విన్నింగ్స్ రన్స్ అందించారు.

281 పరుగుల లక్ష్యాన్ని డిఫెండ్ చేసుకోవడంలో భారత బౌలర్లు పూర్తిగా విఫలమయ్యారు. కెప్టెన్ రాధా యాదవ్ 8 మంది బౌలర్లు మార్చిమార్చి ప్రయోగించినా ఎలాంటి సానుకూల ఫలితం రాలేదు. సైమా ఠాకోర్ 2, జోషిత, తనుశ్రీ తలో వికెట్ తీశారు.

అంతకుముందు యామీ ఎడ్గర్ (19-6-57-5) ఐదు వికెట్ల ప్రదర్శనతో, ప్రెస్ట్‌విడ్జ్ (13.4-2-47-3) మూడు వికెట్ల ప్రదర్శనతో చెలరేగడంతో భారత్ రెండో ఇన్నింగ్స్‌లో 286 పరుగులకే పరిమితమైంది. రాఘ్వి బిస్ట్ (86) రెండో ఇన్నింగ్స్‌లోనూ భారత్‌ను ఆదుకుంది. షఫాలీ వర్మ (52) అర్ధ సెంచరీతో రాణించింది. తేజల్ (39), తనుశ్రీ (25), టైటాస్ సాధు (22 నాటౌట్) ఓ మోస్తరు స్కోర్లు చేశారు.

### శతక్కొట్టిన జింజర్

లోయర్ ఆర్డర్ బ్యాటర్ సియన్నా జింజర్ (103) సెంచరీతో రాణించడంతో ఆసీస్ తొలి ఇన్నింగ్స్‌లో భారత్ స్కోర్‌కు ధీటుగా బదులిచ్చింది. జింజర్‌కు నికోల్ ఫాల్టుమ్ (54), తహిల విల్సన్ (49) సహకరించారు. భారత బౌలర్లలో సైమా ఠాకోర్ 3, రాధా యాదవ్, మిన్ను మణి తలో 2 వికెట్లు పడగొట్టారు.

## చరిత్ర సృష్టించిన ట్రావిస్ హెడ్, మార్ష్..

## 22 ఏళ్ల వరల్డ్ రికార్డు బ్రేక్



స్పోర్ట్స్ న్యూస్ ,24 ఆగస్టు (క్రాంతి న్యూస్): మెకెకే వేదికగా దక్షిణాఫ్రికాతో జరుగుతున్న మూడో వన్డేలో ఆస్ట్రేలియా బ్యాటర్లు విధ్వంసం సృష్టించారు. టాస్ గెలిచి బ్యాటింగ్ దిగిన ఆస్ట్రేలియాకు ఓపెనర్లు ట్రావిస్ హెడ్, మిచెల్ మార్ష్ ఘనమైన ఆరంభాన్ని ఇచ్చారు. వీరిద్దరూ తొలి బంతి నుంచే సౌతాఫ్రికా బౌలర్లపై విరుచుకు పడ్డారు.

గ్రేట్ బారియర్ రీఫ్ అరీనాలో బౌండరీల వర్షం కురిపించారు. వీరిద్దరూ తొలి వికెట్‌కు 250 పరుగుల భాగస్వామ్యం కీలక భాగస్వామ్యం నెలకొల్పారు. ఈ సీనియర్ ప్లేయర్లు ఇద్దరూ సెంచరీలతో సత్తాచాటారు. హెడ్ కేవలం 103 బంతుల్లో 17 ఫోర్లు, 5 సిక్స్‌లతో 142 పరుగులు చేయగా.. మార్ష్ 106 బంతుల్లో 6 ఫోర్లు, 5 సిక్స్‌లతో 100 పరుగులు చేశాడు.

అతడితో పాటు కామెరూన్ గ్రీన్(55 బంతుల్లో 6 ఫోర్లు, 8 సిక్స్‌లతో 118 పరుగులు) సెంచరీతో కదం తొక్కాడు. వీరి ముగ్గురి విధ్వంసం ఫలితంగా ఆస్ట్రేలియా నిర్ణీత 50 ఓవర్లలో రెండు వికెట్ల నష్టానికి ఏకంగా 431 పరుగుల భారీ స్కోర్ సాధించింది. ఇక ఈ మ్యాచ్‌లో సెంచరీలతో మెరిసిన కంగారూ జట్టు ఓపెనర్లు పలు అరుదైన రికార్డులను తమ పేరిట లిఖించుకున్నారు.


తొలి ఓపెనింగ్ జోడీగా..

వన్డేల్లో దక్షిణాఫ్రికా అత్యధిక ఓపెనింగ్ భాగస్వామ్యం నెలకొల్పిన జోడీగా హెడ్-మార్ష్ రికార్డులకెక్కాడు. ఇంతకుముందు ఈ వరల్డ్ రికార్డు ఇంగ్లండ్ ఆటగాళ్లు వి సోలంకి, మార్క్ ట్రెస్కోథిక్ పేరిట ఉండేది. వీరిద్దరూ 2003లో ఓవల్ వేదికగా సౌతాఫ్రికాతో జరిగిన వన్డేలో తొలి వికెట్‌కు 200 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పారు. తాజా మ్యాచ్‌తో 22 ఏళ్ల ఆల్‌టైమ్ రికార్డును హెడ్-మార్ష్ బ్రేక్ చేశారు.

దక్షిణాఫ్రికాపై ఒక వన్డే ఇన్నింగ్స్‌లో సెంచరీలు చేసిన మూడో ఓపెనింగ్ జోడీగా మార్ష్-హెడ్ నిలిచారు. వీరిద్దరి కంటే ముందు సచిన్ టెండూల్కర్, సౌరవ్ గంగూలీ.. వి సోలంకి, మార్క్ ట్రెస్కోథిక్ జోడీలు ఉన్నాయి.

వన్డేల్లో సౌతాఫ్రికాపై ఆసీస్ తరపున అత్యధిక వ్యక్తిగత స్కోర్ సాధించిన మూడో ప్లేయర్‌గా హెడ్(142) నిలిచాడు. ఈ జాబితాలో ఆసీస్ మాజీ ఓపెనర్ డేవిడ్ వార్నర్ అగ్రస్థానంలో ఉన్నాడు. 2016లో ?కేప్‌టౌన్ వేదికగా సౌతాఫ్రికాతో జరిగిన వన్డేలో వార్నర్ 173 పరుగులు చేశాడు.

## ఒక్క రోజులో మానేశాడు



స్పోర్ట్స్ న్యూస్ ,24 ఆగస్టు (క్రాంతి న్యూస్): భారత స్టార్ బౌలర్‌గా ఎదిగే క్రమంలో జస్‌ప్రీత్ బుమ్రా ఫిట్‌నెస్ విషయంలో చాలా కఠినంగా వ్యవహరించాడని అప్పటి టీమ్‌ఇండియా బౌలింగ్ కోచ్ భరత్ అరుణ్ చెప్పాడు. "2013లో అండర్-19 సెలక్షన్స్‌లో పాల్గొనడానికి బుమ్రా జాతీయ క్రికెట్ అకాడమీకి వచ్చాడు. జట్టుకు మాత్రం ఎంపిక కాలేకపోయాడు. 30 మంది సభ్యులు పాల్గొన్న శిబిరంలో మాత్రం ఉన్నాడు. ఆ సమయంలో అతడి బౌలింగ్ శైలిని మార్చేందుకు ప్రయత్నించాం. శైలి మారినా బంతుల్లో వేగం లేదు. బుమ్రా బౌలింగ్ యాక్షన్ భిన్నంగా ఉందని.. ఆ శైలితోనే వేగాన్ని సృష్టించగలుగుతున్నాడని గ్రహించాం. ఆ శైలే అతడిపై ఒత్తిడి పెంచుతుందని అనుకున్నాం. ఫాస్ట్ బౌలర్ కావాలంటే ఫిట్‌గా ఉండాలని బుమ్రాతో చెప్పా. దీంతో దానిపై దృష్టిపెట్టాడు. తనకెంతో ఇష్టమైన బర్గర్లు, పిజ్జాలు, మిల్క్‌షేక్‌లను ఒక్క రోజులో మానేశాడు. బౌలింగ్ అంటే అతడికి ఎంత ఇష్టమో అర్థమైంది" అని భరత్ చెప్పాడు.

KR TV క్రాంతి

సోమవారం 25 ఆగస్టు 2025


# సినిమా న్యూస్

epaper.krtvnews.com

## "ది గర్ల్ ఫ్రెండ్" సినిమా నుంచి రెండో సింగిల్ ప్రకటన

### - ఆగస్ట్ 26న 'ఏం జరుగుతోంది...' లిరికల్ సాంగ్ విడుదల

నేషనల్ క్రష్ రష్మిక మందన్న, టాలెంటెడ్ యాక్టర్ దీక్షిత్ శెట్టి జంటగా నటిస్తున్న సినిమా "ది గర్ల్ ఫ్రెండ్" నుంచి తాజా అప్డేట్ విడుదలైంది. రాహుల్ రవీంద్రన్ దర్శకత్వంలో రూపొందుతున్న ఈ చిత్రాన్ని గీతా ఆర్ట్స్, ధీరజ్ మొగిలినేని ఎంటర్‌టైన్‌మెంట్ సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ప్రముఖ నిర్మాత అల్లు అరవింద్ సమర్పణలో ఈ చిత్రం తెరకెక్కుతోంది.




ఈ రోజు చిత్రబృందం సినిమా నుంచి రెండో పాటను ప్రకటించింది. 'ఏం జరుగుతోంది...' అనే లిరికల్ సాంగ్‌ను ఈ నెల 26వ తేదీన విడుదల చేయనున్నట్లు మేకర్స్ తెలిపారు. ఈ ఫీల్ గుడ్ లవ్ సాంగ్‌కు రాకేందు మౌళి సాహిత్యం అందించగా, ప్రముఖ గాయని చిన్మయి ఆలపించారు. సంగీతాన్ని హేషమ్ అబ్దుల్ వాహబ్ అందించారు.

ఇతర సాంకేతిక విభాగాల్లో కృష్ణన్ వసంత్ సినిమాటోగ్రఫీ నిర్వహిస్తుండగా, శ్రావ్య వర్మ కాస్ట్యూమ్స్ డిజైన్ చేస్తున్నారు. ప్రొడక్షన్ డిజైన్‌ను ఎస్. రామకృష్ణ, మౌనిక నిగోత్రి స్వీకరించారు. పీఆర్ఓగా జి.ఎస్.కే మీడియా మరియు వంశీ కాక, మార్కెటింగ్ విభాగాన్ని ఫస్ట్ షో నిర్వహిస్తున్నారు. ఈ సినిమా విడుదల తేదీకి సంబంధించి పూర్తి సమాచారం త్వరలో వెల్లడించనున్నట్లు చిత్రబృందం పేర్కొంది.

నటీనటులు: రష్మిక మందన్న, దీక్షిత్ శెట్టి తదితరులు ,దర్శకత్వం, రచన: రాహుల్ రవీంద్రన్ , నిర్మాతలు: ధీరజ్ మొగిలినేని, విద్య కొప్పినీడి , సమర్పణ: అల్లు అరవింద్ , బ్యానర్స్: గీతా ఆర్ట్స్, ధీరజ్ మొగిలినేని ఎంటర్‌టైన్‌మెంట్

## 'సుందరకాండ' సినిమా నుంచి 'డియర్ ఐరా'

### లవ్ సాంగ్ విడుదల -ఆగస్ట్ 27న గ్రాండ్ రిలీజ్

హీరో నారా రోహిత్ నటిస్తున్న 20వ చిత్రంగా రూపొందుతున్న 'సుందరకాండ' నుంచి తాజాగా సెన్సిటివ్ అండ్ బ్యూటీఫుల్ లవ్ సాంగ్ 'డియర్ ఐరా' విడుదలైంది. నూతన దర్శకుడు వెంకటేష్ నిమ్మలపూడి తెరకెక్కిస్తున్న ఈ సినిమాకు సంబంధించి ఇప్పటికే టీజర్, ట్రైలర్, మిగతా పాటలు మంచి క్రేజ్‌ను సొంతం చేసుకున్నాయి.



లియోన్ జేమ్స్ సంగీతం అందించిన 'డియర్ ఐరా' పాట, లవ్ ఫీల్‌తో నిండిన ఎమోషనల్ మ్యూజికల్ ట్రీట్‌గా నిలిచింది. శ్రీ హర్ష ఈమని రాసిన లిరిక్స్ ప్రధాన జంట మధ్య ఉన్న బంధాన్ని అద్భుతంగా ప్రతిబింబించాయి. లియోన్ జేమ్స్, కీర్తన వైద్యనాథన్ వోకల్స్ పాటను ఇంకా హృదయాన్ని తాకేలా చేశాయి. లీడ్ పెయిర్ మధ్య కెమిస్ట్రీ కొత్తగా, ఫ్రెష్‌గా ఉండటంతో ఈ పాట సోషల్ మీడియాలో ట్రెండింగ్ అవుతోంది. సినిమాను ఆగస్ట్ 27న గ్రాండ్‌గా విడుదల చేయబోతున్నారు.

తారాగణం : నారా రోహిత్, వృతి వాఘాని, శ్రీదేవి విజయ్‌కుమార్, నరేష్ విజయకృష్ణ, వాసుకి ఆనంద్, సత్య, అజయ్, వీటీవీ గణేష్, అభినవ్ గోమటం, విశ్వంత్, రూపలక్ష్మి, సునైనా, రఘుబాబు

రచన & దర్శకత్వం: వెంకటేష్ నిమ్మలపూడి , నిర్మాతలు: సంతోష్ చిన్నపొల్ల, గౌతమ్ రెడ్డి, రాకేష్ మహంకాళి , బ్యానర్: సందీప్ పిక్చర్ ప్యాలెస్ , డీఓపీ: ప్రదీష్ ఎం వర్మ , సంగీతం: లియోన్ జేమ్స్ ,

ఎడిటర్: రోహన్ చిల్లాలే ,ఆర్ట్ డైరెక్టర్: రాజేష్ పెంటకోట ,సాహిత్యం: శ్రీ హర్ష ఈమని ,కాస్ట్యూమ్ డిజైనర్లు: హర్ష & పూజిత తాడికొండ ,ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: సందీప్ ,యాక్షన్ కొరియోగ్రఫీ: పృథ్వీ మాస్టర్ ,డాన్స్ కొరియోగ్రఫీ: విశ్వ రఘు ,VFX సూపర్‌వైజర్: నాగు తలారి ,PRO: వంశీ-శేఖర్ ,డిజిటల్: ప్రవీణ్ & హౌస్‌ఫుల్ డిజిటల్

## అందుకే ఆ అవకాశం తిరస్కరించా: నటి శ్వాసిక

నటులెవరైనా ఓ పాత్రతో విశేష క్రేజ్ సొంతం చేసుకుంటే.. తదుపరి సినిమాల్లోనూ అలాంటి క్యారెక్టర్లే దక్కుతుంటాయి. 33 ఏళ్ల మలయాళ నటి శ్వాసిక పరిస్థితీ ఇదే. తమిళ సినిమా 'లబ్బర్ పందు'లో హీరోయిన్ తల్లిగా నటించి, అలరించింది. దీంతో చాలామంది దర్శకులు మదర్ రోల్స్ ఆఫర్ చేస్తున్నారని, తల్లిగా నటించే ఆసక్తి లేకే 'పెద్ది'ని తిరస్కరించానని శ్వాసిక ఓ ఇంటర్వ్యూలో తెలిపింది. "ఒకవేళ 'పెద్ది'లో హీరోకు తల్లిగా నటిస్తే కెరీర్ ఎలా ఉంటుందో నాకు తెలియదు. ప్రస్తుతానికి అలాంటి రోల్స్ చేయాలని లేదు. భవిష్యత్తులో ఇలాంటి అవకాశం వస్తే ఆలోచిస్తా" అని పేర్కొంది.శ్వాసిక తెలుగు ప్రేక్షకులకు పరిచయమే. జులైలో విడుదలైన నితిన్ 'తమ్ముడు' మూవీలో నెగెటివ్ షేడ్స్ ఉన్న పాత్రతో ఆకట్టుకుంది. రామ్‌చరణ్ హీరోగా 'ఉప్పెన' దర్శకుడు బుచ్చిబాబు తెరకెక్కిస్తున్న చిత్రమే 'పెద్ది'. క్రీడా నేపథ్య కథతో తెరకెక్కుతోంది. కన్నడ ప్రముఖ నటుడు శివ రాజ్‌కుమార్, బాలీవుడ్ నటుడు దివ్యేందు శర్మ తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. జాన్వీ కపూర్ హీరోయిన్. వచ్చే ఏడాది మార్చి 27న ఈ సినిమా విడుదల కానుంది.



## సుందరి పాత్రపై ట్రోల్స్.. స్పందించిన జాన్వీ కపూర్

జాన్వీ కపూర్ నటించిన లేటెస్ట్ రొమాంటిక్ కామెడీ మూవీ 'పరమ్ సుందరి' . ఈ సినిమా ట్రైలర్ విడుదల అనంతరం జాన్వీపై నెట్టింట ట్రోల్స్ వచ్చాయి. ఉత్తరాదికి చెందిన ఆమెను మలయాళ యువతిగా చూపించడంపై పలువురు అసంతృప్తి వ్యక్తం చేశారు. కేరళ బ్యాక్‌డ్రాప్ చిత్రంలో నటించేందుకు మలయాళ హీరోయిన్స్ లేరా? అంటూ గాయని పవిత్రా మేనన్‌లాంటి వారు ప్రశ్నించారు. సినిమా ప్రమోషన్స్‌లో భాగంగా పాల్గొన్న ఓ ఇంటర్వ్యూలో జాన్వీ వాటిపై స్పందించారు.

"అవును నేను మలయాళ అమ్మాయిని కాదు. మా అమ్మ (శ్రీదేవి) కూడా మలయాళీ కాదు. కానీ, కేరళ సంస్కృతి పట్ల నేనెప్పుడూ ఆసక్తి చూపిస్తా. ముఖ్యంగా మలయాళ సినిమాలకు నేను అభిమానిని. 'పరమ్ సుందరి'లో నేను మలయాళ అమ్మాయిగానే కాదు తమిళ అమ్మాయిగానూ కనిపిస్తా. ఇది వినోదాత్మక కథ. ఈ సినిమాలో భాగం కావడం ఆనందంగా ఉంది" అని జాన్వీ పేర్కొన్నారు.

కేరళ యువతి, దిల్లీ యువకుడి ప్రేమకథే ఈ 'పరమ్ సుందరి'. సిద్ధార్థ్ మల్హోత్రా హీరో. సుందరి దామోదరం పిళ్లైగా జాన్వీ, పరమ్ సచ్‌దేవ్‌గా సిద్ధార్థ్ నటించారు. తుషార్ జలోటా దర్శకత్వం వహించిన ఈ సినిమా ఈ నెల 29న ప్రేక్షకుల ముందుకు రానుంది. "కేరళ.. మలయాళం మోహన్ లాల్, తమిళనాడు.. తమిళ్ రజనీకాంత్, ఆంధ్ర.. తెలుగు అల్లు అర్జున్, కర్ణాటక.. కన్నడ యష్" అంటూ జాన్వీ చెప్పిన డైలాగ్‌లు ట్రైలర్‌లో హైలైట్.



Printed, Published and owned by ----------------------, Printed at ----------------------, H.No. 00000000, ######, #####, 3#####, ##### #####. Telangana State,
Published from ##### #####, H.No. 000000000, ##### #####, ##### #####, ##### ##### ##### #####. ##### #####, Telangana State. Editor: asfghjklqwertt, RNI. No. APTEL/0000/00000, Cell: 1234567890, 0987654321 Email: sample@company.com